త్కిం పై ఫలం ప్రాప్తం మహామునే. నారదః పురా కశ్చిన్మ
హాతేజా బ్రాహ్మణోఽభూన్మహాప్రభో. ౧౧. వేదశాస్త్రార్థ
తత్త్వజ్ఞో దేవదత్త ఇతి స్మృతః, సకలావిద్ద్విజశ్రేష్ఠో విచి
న్త్యాస్మీత్యపుత్రకః ౧౨. ఆరాధయామి దేవేశం విష్ణుం త్రై
లోక్యపావనం, ఇతి సంచిన్త్య మనసా తపశ్చక్రే సుదుర్లభమ్.
౧౩. వృద్ధబ్రాహ్మణరూపేణ ప్రాదుర్భూత్వా తదన్తికే, తప
శ్చరన్తం తం దృష్ట్వా విష్ణుః ప్రాహ మహావిభుః. ౧౪. కిమర్థం
కృతమాశ్చర్యం తపో వద మమ ద్విజ, శ్రుత్వా తద్వాక్యమ
చిరాత్ప్రణమ్య శిరసా హరిమ్. ౧౫ దేవదేవ జగన్నాథ త్రాహి
మాం పురుషోత్తమ, అద్య మే సఫలం జన్మ త్వత్పాదాంభోజ
దర్శనాత్. ౧౬. మనీప్సితం చ సఫలం భవిష్యతి న సంశయః,
అపుత్రకో మహాదుఃఖీ శరణం త్వాం వ్రజామ్యహమ్. ౧౭.
పుత్రం దేహి మహాదేవ సర్వలోకవరప్రద. నారాయణఉవాచ.
ఆయుర్హీనం సుతం వాపి సుతాం వా మృతభర్తృకామ్. ౧౮.
తయో రేకం వృణీష్వాథ దదామి తవ సువ్రత, దేవదత్తఉవా
చ. స్వగృహం ప్రాప్య భార్యాయా ఏతాం వార్తాం నివేద్య చ.
౧౯. ఉభయో రేకమిచ్ఛామి హ్యాగమిష్యామి కేశవ, ఇతి
ప్రణమ్య శిరసా జగామ స్వగృహం ప్రతి. ౨౦. నివేద్య సమ్య
గ్భార్యాయై బహుధాఽఽలోచ్య చిన్తితః, భార్యోవాచ.
సుతా హి యాచ్యా భోః స్వామిన్ భర్తృహీనాపి చ త్వ

యా. ౨౧. తథేత్యుక్త్వా స విప్రేన్ద్రః పునస్తీరం ప్రవిశ్య చ,
నారాయణ నమస్తేఽస్తు పుత్రికాం దాతుమర్హసి. ౨౨. తథే
త్యుక్త్వా మహావిష్ణు రన్తర్ధానం యయౌ తదా, అస్పృష్ట్వా
తం మహావిప్రః పశ్చాత్స్వగృహమాగతః ౨౩. కించిత్కాలే
వ్యతీతే తు పుత్రీ జాతాస్య వై శుభా, సర్వలక్షణసమ్పన్నా
సర్వరోగవివర్జితా. ౨౪. పితుర్గృహే తు సా కన్యా వర్ధితా చ
సురూపిణీ, తతః కాలేతు సమ్ప్రాప్తే వివాహమకరోత్పితా.
౨౫ జన్మాన్తర కృతాత్పాపా త్సా జాతా మృతభర్తృకా,
జననీజనకౌ తస్యా స్తతః స్వర్గమవాపతుః ౨౬. తద్గృహే
విధవా సాపి సర్వధర్మవివర్జితా, నాస్తి నారాయణేత్యుక్తం
వదన్తీ మృతభర్తృకా. ౨౭. అతిథిం నార్చయత్యేవ కదాపి
స్వగృహాగతం, ఏవం కఠినచిత్తా సా స్థితా నిష్ఠురభాషిణీ. ౨౮.
శశ్వదుచ్చార్యతే సాధ్వ్యా మన్నామమాధవయా తయా, ఇతి
తుష్టో హృషీకేశో ద్విజో భూత్వా సమాగతః. ౨౯. తామ
యాచత విష్ణుశ్చ తద్వచస్సాబ్రవీత్పునః, కాలోఽయం నాస్త్యతిథికా
కిమర్థమిహమన్యసే. ౩౦. ఇతి బ్రువాణం తం విష్ణుం గత్సా లే
పాంశుకం దదౌ, తన్మధ్యే చాఢకం బీజం దృష్ట్వా హరిరవాప
యత్. ౩౧. మృతా కాలేన సా కీటో భూత్వా తత్పృష్ఠభుక్
స్థితా. తతః కదాచిత్తాం స్మృత్వా దేవీం హరిరువాచ హ. ౩౨.
ద్రష్టుం యాస్యామి హే దేవి ఏహి నారాయణాభిధాం,
ఇత్యుక్త్వాఽథ గతే విష్ణౌ సహ తేన రమా యయౌ. ౩౩.
ఆగత్య కిం సుభద్రం తే హరిరిత్యన్వయుఙ్క్త తాం, కీటఉవా
చ. ఏవం తిష్ఠామ్యహం దేవ ప్రసీద జగదీశ్వర. ౩౪. ఇతి ప్రణ
మ్య శిరసా కీటస్తూష్ణీం స్థిత స్తదా, దేవ్యువాచ. కిమర్థమేషా

కీటో౽భూత్తేన దేవ వదస్వ మే. ౩౫. ఇతి పృష్టస్తయా విష్ణు
స్తస్యై వృత్తాన్తమవోచత, తచ్ఛ్రుత్వా కమలా దేవీ తన్మోక్షం
చాప్యపృచ్ఛత. ౩౬. శ్రీభగవానువాచ ఊర్జే మాసి సితే
పక్షే ద్వాదశ్యామస్తి యద్వ్రతం, తద్వ్రతస్య ఫలం కించిద్దా
తుమర్హసి శోభనే. ౩౭. ఇతుబిస్తు ఫలేనైవ ముచ్యతే పాప
బంధనాత్, తథేతి శ్రీప్రదా తస్యై కీటో౽పి స్త్రీత్వమాప హి.
౩౮. స్త్ర్యువాచ. అద్య మే సఫలం జన్మ జీవితం చ సుజీవి
తం, వ్రతాని సఫలాన్యద్య భవత్పాదాబ్జదర్శనాత్. ౩౯.
ఇతి స్తుత్వా౽థ సా నారీ శ్రియం ప్రాహ ముదా యుతా,
అహమేతద్వ్రతం దేవి కరిష్యామి వదస్వ మే. ౪౦. దేవ్యు
వాచ కార్తికే చ సితే పక్షే చైకాదశ్యాముపోష్య చ. తుల
సీం పూజయిత్వా౽థ పుష్పవస్త్రైశ్చ చూర్ణకైః. ౪౧. పుష్ప
ద్యైః ఫలజాలైశ్చ ధూపదీపాదిభిః క్రమాత్, రాత్రౌ జాగరణం
కృత్వా పురాణపఠనాదిభిః. ౪౨. తతః ప్రభాతవేళాయాం
స్నాత్వా ధృత్వాంబరం శుచిః, తులసీం పూర్వవత్పూజ్య
కృత్వా వై పిష్టకత్రయమ్. ౪౩. ఏకం తులస్యా యేకం తు
బ్రాహ్మణాయ నివేదయేత్, అవశిష్టం తు యచ్చైకం నిధా
యోలూఖలే పదః. ౪౪. ప్రోక్ష్యేత్ముసలైర్నారీ సా
హాస్యాత్పుణ్యజనాన్వితా, కీర్తనీయా మహావిష్ణోః కథాస్త
ల్లగ్నచేతసా. ౪౫. షడ్రసోపేతమన్నం చ దద్యాద్దక్షిణయా
సహ, స్వయం చాపి హి భుంజీయాదిష్టకామార్థసిద్ధయే. ౪౬.
ఏవం పక్షాబ్దపర్యన్తమాచరేత్సుసమాహితః, ఆదావన్తే చ
మధ్యే చ కుర్యాదుద్యాపనం ముదా. ౪౭. లక్ష్మీవిష్ణ్వోశ్చ

ప్రతిమే కుర్యాచ్ఛక్త్యనుసారతః, గోమయేనానులిప్యాథ స్థ[illegible]
వల్లిం ప్రకల్పయేత్. ౪౮. తన్మధ్యే పంచ [illegible] సంస్థాప్య
శ్వేతతణ్డులాన్, నిక్షిప్య ప్రతిమాయుగ్మం తత్ర [illegible]
రమామ్. ౪౯. లక్ష్మీనారాయణం దేవం పూజయేత్ [illegible]
కమ్. అఖండితం నవం వస్త్రమేకైకస్య పృథక్ పృథక్. ౫౦.
గన్ధపుష్పాక్షతైర్ధూపైర్దీపైర్నైవేద్యసంయుతైః, నానావిధో
పచారైశ్చ పూజయిత్వా యథా విధి ౫౧ ప్రదక్షిణాన్నమస్కారాం
శ్చ పంచ పంచ క్రమేణతు, రాత్రౌ జాగరణం కుర్యాత్పురాణ
కథనాదిభిః ౫౨. తతః ప్రభాతవేళాయాం నద్యాం స్నాత్వా
సమాహితః, గృహమాగత్య మేధావీ పునః పూజాం సమాచ
రేత్. ౫౩. ఏవంకృత్వా విధిజ్ఞాయ ఆచార్యాయ కుటుంబినే,
సుశీలాయ సుశాన్తాయ ప్రతిమాదానమాచరేత్. ౫౪.
సువాసినీద్వయం పంచదశ బ్రాహ్మణసత్తమాన్, [illegible]
తుష్టాన్ భోజనాద్యైర్వస్త్రాద్యైశ్చ విశేషతః ౫౫. బ్రాహ్మ
ణాన్భోజయేత్పశ్చాత్స్వయం భుంజీత బంధుభిః, ఏవం శక్త్య
నుసారేణ విత్తశాఠ్యం న కారయేత్. ౫౬. న[illegible]
తం యాతు పునఃకీటా భవిష్యతి, ఏవమాచరితం [illegible]
భీష్టప్రదం వ్రతమ్. ౫౭. తేషాం భుక్తిశ్చ ముక్తిశ్చ [illegible]
న సంశయః, ఇత్యుక్త్వాథ మహాలక్ష్మీరన్తర్ధానం [illegible]
తదా. ౫౮. ఏవం క్రమేణ సా కన్యా కృత్వా వ్రతమనుత్త
మం, ఇహ భుక్త్వాధికసుఖమన్తే స్వర్గం జగామ హి. ౫౯.
యే పఠన్తీదమాఖ్యానం శృణ్వన్తి శ్రద్ధయాన్వితాః, తే సర్వ
పాపనిర్ముక్తా యాస్యన్తి పరమాం గతిమ్ ౬౦
ఇతి భవిష్యోత్తరపురాణే మధుసద్వాదశీవ్రతకథా సమాప్తా.

కథాప్రారంభము.

సూతపౌరాణికుండు శౌనకాదిమహర్షులం జూచి మీ కొక వ్రతంబు చెప్పెద వినుండని యిట్లనెను. తొల్లి యొకప్పుడు శ్రీకృష్ణుండు సత్యభామతోడ వనవిహారంబు సల్పుటకై బృందావనంబునకు వేంచేసియుండఁగా, అట్టి యెడ నారదుండును శ్రీకృష్ణుని దర్శనము సేయుటకై యచ్చటికి వచ్చెను. అప్పుడు కృష్ణుండు నారదమహామునిని నర్ఘ్యపాద్యాది సత్క్రియలచే గౌరవించి; తగిన పీఠమునందుఁ గూర్చుండఁజేసి, "మునీంద్రా! మీరు త్రిలోకసంచారులు. సకలధర్మముల నెఱిఁగినవారు. లోకంబునకు హితంబుచేయువారలు. కావున మీరొక్క వ్రతోత్తమంబు నా కెఱిఁగింప వేఁడెదను" అని యడుగఁగా, నారదుఁ డిట్లనియె. ఓ యశోదానందనా, నే నిప్పుడు బ్రహ్మలోకంబునుండి వచ్చుచున్నాను. బ్రహ్మదేవుఁడు సరస్వతీదేవి కానతిచ్చిన గోపద్మవ్రతంబు నీ కెఱిఁగించెద నాలకింపుము. ఈ వ్రతంబు వ్రతంబులలో నుత్తమంబు; ఈ వ్రతం బాచరించువారికి పుత్రపౌత్రాదులును, సకలసంపదలును గలుగును. ఈ వ్రతంబును జేయవలసినవిధానంబు చెప్పెద నాలకింపుము. ఆశ్వయుజ శుక్లపక్షైకాదశినాఁ డుపవాసంబొనర్చి, తులసికోటయందుఁ గాని నైవేద్యములు ముగ్గులుపెట్టి, ఐదు దీపములు వెలిగించి, యచ్చట తులసీదేవిని మహావిష్ణుసమేతముగా నారాధించి, గంధపుష్పాక్షతలతోఁ బూజించి, ఐదువిధములైన భక్ష్యఫలాదులను నివేదనచేసి, ఐదుతాంబూలములిచ్చి, యైదు ప్రదక్షిణములను, నైదునమస్కారంబులను జేయవలయును. ఇట్లు, ఆశ్వయుజశుద్ధఏకాదశి మొదలు

కార్తీకశుద్ధ ఏకాదశిపఱకుఁ బూజచేయుచుండి, ఆ యేకాదశి నాఁడు ఉపవాసముచేసి, మొదటఁ బూజచేసిన స్త్రీ శాస్త్రోక్త నియమములతో, తులసీదేవీపూజను విష్ణుమూర్తిపూజను గావించి, చాఁపమొదలైనవి పఱచుకొనక నేలమీఁదఁ బరుండి, రాత్రి జాగరణము చేయవలయును. మఱునాఁడు ద్వాదశినాఁ డుదయంబున లేచి, స్నానమాచరించి, శుభ్రవస్త్రముల ధరించి, యాభరణాలంకృతులై, యొకమానెఁడు బియ్యపుఁబిండితో మూఁడు పిష్టకములు (పిండిముద్దలు) చేసి, యొకటి తులసీదేవికి నివేదనచేసి, మఱియొకటి బ్రాహ్మణునికి వాయనమొసఁగి, మఱొకటి యొక్కటి రోటిలోనుంచి, పాలుపోసి రోఁకటితో దంచ వలెను. అట్లు దంచునప్పుడు పాలచుక్కలెన్ని తన దేహముపైఁ బడుచున్నవో, యన్ని వేలయేండ్లు స్వర్గలోకంబునఁ బూజింపఁ బడుచున్నాఁడు. అని నారదుండు చెప్పఁగా, శ్రీకృష్ణుఁడు మునీంద్రా! ఆవ్రతంబు నెవ్వరాచరించిరి? ఆవ్రతంబు చేయు టచే వారికెట్టిఫలంబుగలిగెను? అని యడుగఁగా నారదుఁ డిట్లనియె. ఓ మహాప్రభూ! పూర్వము దేవదత్తుఁ డను పేరు గల యొక బ్రాహ్మణుం డుండెను. అతఁడు బ్రహ్మనిష్ఠగల వాఁడు. వేదవేదాంగములు జదివి వానియర్థము నెఱింగిన వాఁడు. ఆబ్రాహ్మణుఁడు సంతతిలేమిచే "నేను సంతాపితుఁ డయియున్నాను. కావున జగన్నాథుండగు విష్ణుమూర్తిఁ బ్రసన్నుని జేసికొం చెదను" అని మనసునఁ దలపోసి, సామాన్యజనులచేఁ జేయ నలవికాని తపంబొనరించెను. అప్పుడు విష్ణుమూర్తి యతని తప స్సునకు మెచ్చి, ముసలిబ్రాహ్మణరూపముతో నాదేవదత్తుని ముందఱ నిలిచి, "ఓ బ్రాహ్మణోత్తమా! యేల యిట్లుగ్ర తపంబు సేయుచున్నా"వని అడుగఁగా, ఆబ్రాహ్మణోత్తముఁడు

వెంటనే విష్ణుమూర్తికి వందనముచేసి, "ఓదేవదేవా! ఓజగన్నాథా!! ఓపురుషోత్తమా!!! నన్నుఁగావవే. తమపాదారవిందముల దర్శనముచే నాజన్మము పావనంబయ్యె. ఇక నా మనోరథంబు సిద్ధింపఁగలదని నేను నమ్మెద"నని యనేకవిధంబుల విష్ణుమూర్తిం బొగడఁగా, అంత విష్ణుమూర్తి తన్నునేకవిధంబుల స్తుతించుచున్న యాబ్రాహ్మణోత్తమునిం జూచి, "ఓవిప్రోత్తమా! నీకేమివరంబు గావలయును వేఁడు" మనిన నాద్విజశ్రేష్ఠుండు "దేవదేవా! నాకు సంతతిలేదు. 'అపుత్రస్య గతిర్నాస్తి' యని ధర్మశాస్త్రము ఉద్ఘోషించుచుండుఁ గావున, నాకట్టి హీనగతి లేకుండునట్లు, పుత్త్రుండు గలుగునట్లు వరం" బిమ్మని యడిగెను.

అంతట శ్రీమన్నారాయణుండా బ్రాహ్మణునిం జూచి, "విధి యెవ్వరికిని దప్పింప వీలుగాదు. నీకు ఆయుస్సులేని కొమరుండు గలుగవలయునా? లేక బాల్యముననె వైధవ్యమును బొందు కొమరిత గావలయునా" యని యడిగెను. అందుల కాబ్రాహ్మణుండు, "కేశవా! నేను నాయింటకేగి, ఈవిషయంబు నాభార్యకుఁ దెలియఁజెప్పి యావల విన్నవించెద" నని చెప్పి, తనయింటికి వెళ్ళి యీసంగతి భార్యతోఁ జెప్పఁగా, ఆవిప్రుని యిల్లాలు "నాథా! ఆయుస్సు లేనిపుత్త్రునిఁ గోరుటకంటె విధవ యగుకూఁతును గోరుటయే మేలు! మనముందట నెద్దు మొద్దుగానైనఁ బడియుండును గదా!" అని చెప్పఁగా, బ్రాహ్మణుఁడు తన పత్నియొక్క యభిమతంబు గనుఁగొని, మరల దేవదేవుఁడయిన జగన్నాథునికడకేతెంచి విధవయయినను, కూఁతునే యిమ్మని వేఁడెను. విష్ణుమూర్తియు నట్లే యగుఁగాక యని యాబ్రాహ్మణుని కనుగ్రహించి, యంతర్ధానమయ్యెను. ఆబ్రాహ్మణునికిఁ

తర్వాతఁ గొంతకాలమునకుఁ గుమార్తెగలిగెను. ఆకన్యక సర్వ శుభలక్షణములతోఁ గూడినదై, తల్లిదండ్రులకానందము గల్గించుచు, శుక్ల పక్షచంద్రునివలె దినదినప్రవర్ధమానయై పెరుగుచుండెను. ఆమెకు వయసురాఁగా, నామె యౌవనసౌందర్యముచే మన్మథుని రాణియగు రతీదేవింబోలియుండెను. అప్పుడా బ్రాహ్మణుఁ డా దగుసాకన్యకు వివాహయోగ్యప్రాయమగుటచే నొకఁ బేద బ్రాహ్మణుఁ డాపెకు వివాహంబు గావించెను. అప్పుడా బ్రాహ్మణునిపుత్రిక లావణ్యవతియయ్యు, పూర్వజన్మకృత దుష్కర్మ కర్మమువలన విధవ యాయెను. ఆపిల్లయొక్క తల్లిదండ్రులు మనోదుఃఖముచే శీఘ్రకాలముననే మరణించిరి.

తర్వాత, ఆవిధవయే యాయింటికిఁ బెద్దదై, యన్నిధర్మములను వదలిపెట్టి, తనయింటి కేయతిథి వచ్చి యేమి యాచించినను, "లేదునారాయణ, లేదునారాయణ" అని చెప్పుచుండఁ [illegible] రాలై, వచ్చినవారినందఱను బొమ్మనుటచేయుచు, [illegible] బిడికెఁడు బియ్యమైనను బెట్టియుండఁగను. అట్లుండఁగా, విష్ణు మూర్తి నారాయణ నారాయణ యని తననామము నుచ్చరించు చుండుటం దులకై, మనంబున సంతసించి, బ్రాహ్మణరూపమును దాల్చి నావిధవయింటికి వచ్చి యుపాదానమడుగఁగా, ఆమె యుండి అ తనుజెప్పినట్లె 'లేదు నారాయణ' అని యుత్తరమిచ్చెను. ఆపలు కులు విని విష్ణుమూర్తి మరల నావిధవతో 'ఎందుకమ్మా! యీలాగుఇంటికివచ్చినవారి నెల్ల నవమానించెదవు' అనఁగానే ఆవిధవ కోపముచేఁగన్నులెఱ్ఱఁజేసి, తానిల్లలుకుచు అలుకుచుండఁ దనచేతనున్న పేడనీటితో నిండియున్న యలుకుచుట్ట నాబ్రాహ్మ ణునియొడిలో వేసెను. తర్వాత నాబ్రాహ్మణరూపి యగువిష్ణువు వెలుపలికివచ్చి యాఅలుకుచుట్టను విదిలించిచూడఁగా దాని

యందొకకందిగింజ యొక్కటి గాన్పించెను. శ్రీమహావిష్ణువు ఆ కందిగింజను మొలవవేయఁగా, అది మొలకయెత్తి చెట్టుగాఁ బెరిగియుండెను. తర్వాత, ఆవిధవ కొంతకాలమునకు మృతయై చీడపురుగై పుట్టి యాకందిచెట్టునందలియాకులం దినుచుండెను.

తర్వాతఁ గొంతకాలమునకు మహావిష్ణువు ఆవిధవ చీడపురుగై కందిచెట్టునందలియాకులం దినుచుండుటను జ్ఞప్తికిదెచ్చుకొన్నవాఁడై, తనదేవేరిం జూచి, ప్రియా! నారాయణుయను చుండు నాపేరు నకుం బోదమని లక్ష్మీసమేతుండై వచ్చి యాకందిచెట్టున కీటకరూపమున నున్న యావిధవం జూచి, సేయముతో నున్నావా? యని యడుగఁగా, జగదీశ్వరా! తమకుఁ దెలియనిదేమియున్నది? నేనిచ్చట నీరీతినున్నానని చెప్పఁగా, లక్ష్మీదేవి నాథునిఁ గాంచి, 'దేవదేవా! యేల యీవనితకుఁ జీడపురుగు జన్మమెత్తవలసివచ్చెను?' అని యడుగఁగా, లక్ష్మీదేవికి విష్ణుమూర్తి పూర్వజన్మవృత్తాంతము వినిపించెను. అట్టయిన నామె కెన్నఁడు జన్మమోక్షముగలుగునని మఱల లక్ష్మి విష్ణుమూర్తి నడుగఁగా, "ఓదేవీ! నీవు కార్తికశుద్ధ ద్వాదశినాఁడాచరించిన మథన (చిలుకు) ద్వాదశీవ్రతఫలంబిమ్ము. చెఱుకుపాల బొట్టుపడుటవలని ఫలముచేతనే దీనికిముక్తిగలుగునని చెప్పెను. వెంటనే లక్ష్మీయును నట్లె యామెకు మథనద్వాదశీఫలంబు నొసంగెను. ఆఫలప్రభావముచే నామె కీటకజన్మము విడిచి, స్త్రీజన్మముధరియించెను. వెంటనే యాస్త్రీలక్ష్మీదేవితోడఁ దనముందట నిలుచున్న విష్ణుమూర్తిం గాంచి, వారిరువురకుఁ బ్రదక్షిణనమస్కారములు గావించి, లక్ష్మీదేవిం జూచి, "యోజగజ్జననీ, మీపాదదర్శనముచే నానోములెల్ల ఫలించినవి. నాజన్మము పావనంబయ్యెను. ఈవ్రతంబు నాకుపదేశింపుము. నేనాచరించె

దను” అని యడుగఁగా, మహాలక్ష్మి యిట్లనియె. కార్తీకశుక్ల పక్షైకాదశినాఁ డుపవాసముచేసి, తులసికోటముందఱ పంచె వన్నెముగ్గులతో నైదుపద్మములు రంగవల్లులుదీర్చి తులసీదేవిని, శ్రీమహావిష్ణువును షోడశోపచారపూజలఁ బూజించి, రాత్రి జాగరణముచేసి, పురాణము మొదలగువానిచేఁ గాలంబు పుచ్చి, మఱునాఁడు వేఁకువ స్నానమాచరించి మడుఁగుబట్టగట్టి, మరలఁ దులసీదేవికిని, విష్ణుమూర్తికిని పూజఁ గావించి, మూఁడు పిండిముద్దలుచేసి, యొక్కటి తులసికి నివేదనచేసి మఱొక్కటి బ్రాహ్మణునకు వాయన మిచ్చి, మిగిలినయొక్కటి రోటలో వేసి పాలుపోసి చెఱకుగడలతోఁ బెక్కుండ్రు ముత్తైదువలతోఁ గూడ పాటలుపాడుచు దంచవలెను. అట్లు దంచిన తర్వాత, బ్రాహ్మణులకును సుమంగలులకు దక్షిణతాంబూలములు మొదలగువాని నొసఁగి, షడ్రసోపేతమయినభోజనంబు బెట్టి పిదపఁ దాను భుజింపవలెను. ఇట్లయిదువత్సరములు చేయుచు నోము మొదలుపెట్టునప్పుడుగాని, మధ్యఁగాని కడపటఁగాని యుద్యాపనము గావింపవలెను. వారివారిశక్తికొలఁది లక్ష్మీనారాయణులప్రతిమలనుగావించి, యింటఁ బరిశుద్ధమగు నొకస్థలమునఁ బంచవర్ణపుముగ్గులు వెట్టి, అందయిదుమానికల బియ్యముపోసి, యందాలక్ష్మీనారాయణప్రతిమలనునిచి, ప్రాణప్రతిష్ఠనుగావించి యైదేసి నమస్కారములు గావింపవలెను. అట్లు పూజించి యా రాత్రి పురాణపఠనాదులచేఁ గాలముగడపి, మఱునాఁడుదయమున నదియందు స్నానముచేసి, యింటికివచ్చి పునఃపూజయొనరించి, శమదమాది సంపదగల సదాచారసంపన్నుఁడైన కుటుంబియైన తనపురోహితునకుఁ బ్రతిమాదానము చేయవలెను. తర్వాత ఇరువురు ముత్తయిదువులకును, పదునైదుగురు బ్రాహ్మ

ణోత్తములకును షడ్రసోపేతంబయిన భోజనంబులు పెట్టి వారిని వస్త్రభూషణ తాంబూలాదుల సంతోషపఱచి, తర్వాత బ్రాహ్మణసమారాధన మొనరించి, తాను దన బంధుజనులతోడ భుజింపవలయును. ఈవ్రతంబునకుఁ దన శక్తి వంచనసేయక యుద్యాపనంబు చేయవలెను. వ్రతోద్యాపనముచేయని మొదలఁ బురుగులై పుట్టుచున్నారు. విధిప్రకార మీవ్రతంబుచేయువా రిహపరంబులందు సకల సౌఖ్యములందుదురని లక్ష్మీదేవి వ్రతవిధానంబుఁ జెప్పి యంతర్ధానంబుఁ నొందెను. తర్వాత, ఆవనితయు మథనద్వాదశీ వ్రతం బొనర్చి యిహలోకంబున సకలసౌఖ్యముల ననుభవించి, పిదప విష్ణుసాయుజ్యమును నొందెను. ఎవ రీవ్రతకథను జదువుచున్నారో, లేక వినుచున్నారో, వారు సకలపాపముల నుండి తొలఁగినవారై యుత్తమలోకములను బొందుదురు.

ఇది మథనద్వాదశీవ్రతకథ

సంపూర్ణము.

అమావాస్యాసోమవతీవ్రతము.

ఆచమ్య దేశకాలౌ సంకీర్త్య. శుభేశోభనే...ఏవంగుణ విశేషణవిశిష్టాయామస్యాం శుభతిథౌ అహం సమస్తజన్మసు సౌభాగ్యసిద్ధ్యర్థం ఇహజన్మజన్మాంతరే చ సకలపాపక్షయార్థం పుత్రపౌత్రాద్యభివృద్ధ్యర్థం సంతతిచిరజీవిత్వపరమసౌభాగ్యకామాఽస్యాంసోమవత్యామమాయాం బ్రహ్మవిష్ణుశివాత్మకాశ్వత్థవృక్షే యథామిలితోపచారైః లక్ష్మీనారాయణపూజాం కరిష్యే. తదాదౌ నిర్విఘ్నకామో గణపతిపూజాం కలశపూజాంచ కరిష్యే. ఇతిసంకల్ప్య. ఆదౌ కలశపూజాం కృత్వా గణపతిపూజాంకృత్వా. పీఠపూజాం ద్వారపూజాం చకృత్వా. అశ్వత్థమూలే ఉదకసేచనం కృత్వా.

"అతోదేవాఅవన్తునఃయతో విష్ణుర్విచక్రమే, పృథివ్యాః సప్తధామభిః"—

ఇతి మన్త్రేణ అశ్వత్థమూలేవిష్ణుం ధ్యాత్వా ప్రతిష్ఠాప్య పూజయేత్.

"అశ్వత్థే వో నిషదనం పర్ణే వోవసతిః కృతా, గోభాజ ఇత్కిలాసథయత్సనవథపూరుషమ్."

ఇతి మన్త్రేణ "మూలతో బ్రహ్మరూపాయ మధ్యతో విష్ణురూపిణే, అగ్రతః శివరూపాయ వృక్షరాజాయతే నమః."

ఇతి పురాణ మన్త్రేణ అశ్వత్థస్య షోడశోపచారాన్ కుర్యాత్.

ఇంద్రాదిసురసంసేవ్య యోగనిద్రాపరాయణ, లక్ష్మ్యా సహా సురశ్రేష్ఠ సుస్థిరో భవ సర్వదా. దేవదేవ మహాప్రాజ్ఞ లోకేశ సురపూజిత, యావత్పూజాం సమాప్యేఽహం తావత్త్వం సుస్థిరో భవ.

సర్వవ్యాపక విశ్వేశ కృపయా దీనవత్సల, మయోపపా
దితాం పూజాం గృహాణేమాం హే మాధవ. (శరణం మే జగ
న్నాథ శరణం భక్తవత్సల, వరదో భవ హేనాథ కరుణాకర
శాశ్వత) మూలాని బ్రహ్మణో యస్య ఋగ్వేదోఽంగాని
పల్లవాః, ఫలాని యజ్ఞశాఖాశ్చ నారాయణ దయాం కురు (ఓం
నమో వాసుదేవాయ సత్యానన్దచిదాత్మనే, రత్నసింహాసనం
తుభ్యం దాస్యామి స్వీకురు ప్రభో.) సూర్యకోటిప్రభానాథ
సర్వవ్యాపిన్ రమాపతే, ఆసనం కల్పితం భక్త్యా గృహాణ పురు
షోత్తమ. ఆసనమ్. నారాయణ జగద్వ్యాపిన్ జగదానంద
కారక, విష్ణుక్రాన్తాది సంయుక్తం గృహ్ణా పాద్యం మయార్పి
తం, (గజవాహన సర్వజ్ఞ సర్వలక్షణసంయుత, పాద్యం గృహాణ
మద్దత్తం శ్రియా సహ సురోత్తమ) పాద్యమ్. ఫలగన్ధాక్ష
తైర్యుక్తం పుష్పపూగసమన్వితం, అర్ఘ్యం గృహాణ భ
గవన్ విష్ణో సర్వఫలప్రద. (పరిత్రాణపరానన్ద పద్మపత్త్రేక్షణ
ప్రభో, గృహాణార్ఘ్యం మయా దత్తం కృష్ణ విష్ణో జనార్దన)
అర్ఘ్యమ్. కర్పూరైలాలవఙ్గాదిశీతలం సలిలం విభో, రమార
మణ దేవేశాచమనం ప్రతిగృహ్యతామ్ ఆచమనీయం. నమో
నిత్యాయ శుద్ధాయ యోగధ్యానపరాయణ, మధుపర్కం గృహా
ణేదం సర్వలోకైకనాయక. మధుపర్కమ్. పఞ్చామృతం మ
యానీతం పయో దధి ఘృతం మధు, శర్కరాదిసమాయుక్తం
స్నానార్థం ప్రతిగృహ్యతామ్. సంస్నాపనం కరిష్యామి లక్ష్మీ
నారాయణ ప్రభో, స్నానేనానేన దేవేశ మమ పాపం వ్యపోహ
తు. పంచామృతస్నానమ్. గంగా కృష్ణా గౌతమీ చ కావేరీ
చ శతహ్రదా, తార్క్ష్య ఆనీతముదకం స్నానార్థం ప్రతిగృహ్య

తామ్. గంగోదకం సమానీతం సువర్ణ కలశస్థితం, స్నానార్థం
మయా నీతం గృహాణ పరమేశ్వర. శుద్ధోదకస్నానమ్. (గం
ధాదిపూర్వపూజాం సమాప్య అభిషేకం కుర్యాత్) తతః. పీ
తవాసస్త్వయి విభో మయానీతం సుదాహృతం, వాసః ప్రీ
త్యా గృహాణేదం పురుషోత్తమ కేశవ. దేవదేవ జగన్నాథ
నమః శ్రీవత్సధారిణే, వస్త్రయుగ్మం ప్రదాస్యామి సంగృహాణ
జనార్దన. వస్త్రయుగ్మమ్. ఉపవీతం సోత్తరీయం మయా ద
త్తం సుశోభనం, విశ్వమూర్తే గృహాణేదం నారాయణ జగ
త్పతే. (లక్ష్మీశాయ నమస్తేఽస్తు త్రాహి మాం భవసాగరాత్,
బ్రహ్మసూత్రం చోత్తరీయం గృహాణ ప్రార్థితో మయా
యజ్ఞోపవీతమ్. అశ్వత్థహూతభుగ్వాస గోవిన్దస్య సదాశ్రయ,
అశేషం హర మే పాపం వృక్షరాజ నమోఽస్తు తే. అలం
కారార్థం సూత్ర వేష్టనమ్. మలయాచలసంభూతం ఘనసారం
మనోహరం. విలేపనం సురశ్రేష్ఠ చందనం ప్రతిగృహ్యతామ్.
కర్పూరాగురుకస్తూరీ కుఙ్కుమోన్మిశ్రచన్దనం, తుభ్యం ప్రదా
స్యామి దేవేశ సంగృహాణ నమోఽస్తు తే.) గంధాన్. తండులాన్
నార్ద్రికాన్ స్వచ్ఛాన్ మహాప్రీతిసముద్భవాన్, అక్షతాన్
నర్పయే తుభ్యం గృహాణ పరమేశ్వర. అక్షతాన్. తులసీజాతి
కమలమల్లికాచంపకానిచ, పుష్పాణి హర గోవిన్ద గృహాణ
పరమేశ్వర. (మాల్యాని చ సుగన్ధీని మాలత్యాదీని చ ప్రభో,
మయాఽహృతాని పూజార్థం గృహాణ కమలాధిప. నానావిధ
పుష్పాణి

అథాంగపూజా.

"పూజయామి" అని కడపటఁ జేర్చుకొనవలెను.

నారాయణాయ నమః పాదౌ
కేశవాయ నమః గుల్ఫౌ
హరయే నమః జఙ్ఘే
సంకర్షణాయ నమః ఊరూ
పరంధామాయ నమః కటిం
పద్మనాభాయ నమః నాభిం
దామోదరాయ నమః ఉదరం
కాలాత్మనే నమః స్తనౌ
రామాయ నమః స్కన్ధౌ
వైకుంఠాయ నమః కంఠం
అనిరుద్ధాయ నమః బాహూ
పరమేశ్వరాయ నమః హస్తౌ
వేదాది దేవాయ నమః ముఖం
పుష్కరనేత్రాయ నమః నేత్రే
వాసుదేవాయ నమః శ్రోత్రే
సర్వవ్యాపినే నమః శిరః
సర్వేశ్వరాయ నమః సర్వాణ్యఙ్గానిపూజయామి.

అథ నామావలిః.

ఓం పరమాత్మనే నమః
పరమేశ్వరాయ
పరబ్రహ్మణే
విరిఞ్చయే
శివాయ
రుద్రాయ
నారాయణాయ
వనస్పతయే
వృక్షరాజాయ
వేదాత్మనే
ప్రకృతయే
దేవాత్మనే
త్రిమూర్త్యాత్మనే నమః
ఊర్ధ్వమూలాయ
ఛన్దఃపర్ణాయ
అవ్యయాయ
పాపఘ్నాయ
జ్ఞానవృక్షాయ
భూతవాసాయ
పుణ్యాయ
శివాకారాయ
మహామూలాయ
ఋషిసేవితాయ
తపఃఫలాయ

అగ్నిగర్భాయ నమః
అరణయే
సమిధాకరాయ
సూర్యాశ్వజాయ
విభూతయే
శమీపతయే
అశ్వత్థాయ
కేశవాయ
హరయే
సంకర్షణాయ
వరాహాయ
పద్మనాభాయ
దామోదరాయ నమః
కాలాత్మనే
వైకుంఠనాథాయ
అనిరుద్ధాయ
పరమేశ్వరాయ
దేవాదిదేవాయ
పుష్కరనేత్రాయ
వాసుదేవాయ
సర్వవ్యాపినే
సర్వేశ్వరాయ
అశ్వత్థనారాయణస్వామినే నమః

నానావిధపరిమళపత్రపుష్పాణి సమర్పయామి

గుగ్గులం ఘృతసంయుక్తం నానాగంధైః సుసంయుతం, ధూపం గృహాణ కృపయా సుప్రీతో వరదో భవ. ధూపః హి అజ్ఞానదమనాయేతి జ్ఞానబుద్ధి ప్రదో భవ, వహ్నినా యోజితం దీపం గృహాణ పరయా ముదా దీపమ్. సుపక్వాన్నం సప్రసాధితం నానాభక్ష్యైశ్చ సంయుతం, మయా ప్రదత్తం నైవేద్యం సంగృహాణ శ్రియా సహ. భక్ష్యం భోజ్యం లేహ్యం చోష్యం ఖాద్యం మయాహృతం, ప్రీతయే పరమేశస్య దత్తం మే స్వీకురు ప్రభో. నైవేద్యమ్. ప్రాణాయ స్వాహా అపానాయ స్వాహా వ్యానాయ స్వాహా ఉదానాయ స్వాహా సమానాయ స్వాహా. గంగోదకం సమానీతం పానార్థం పరమం శివం, హృషీకేశ నమస్తుభ్యం గృహాణ పరయా ముదా. మధ్యేమధ్యేపా

నీయమ్ ఉత్తరాపోశనం హస్తప్రక్షాళనం, ముఖప్రక్షాళనం
చ కరోద్వర్తనార్థే చందనమ్. ఇదం ఫలమితి ఫలాని. పూగీఫల
మితితాంబూలమ్. హిరణ్యగర్భేతిదక్షిణామ్ త్వదాభాసా భాస
తే లోకః కోటిసూర్యసమప్రభ, నీరాజయిష్యే త్వాం విష్ణో
కృపాం కురు మయి ప్రభో, హిరణ్యపాత్రం మధోరితిమంత్రే
ణ చ నీరాజనమ్. శ్రీనమతే సర్వభూతాత్మన్ త్రాహి మాం
భవసాగరాత్, మధుసూదన దేవేశ గృహాణ కుసుమాంజలిమ్.
మంత్రపుష్పాంజలిమ్ మయా కాయేన మనసా వాచా జన్మశతా
ర్జితం, పాపం ప్రశమయ శ్రీశ ప్రదక్షిణపదేపదే. ప్రదక్షిణ
త్రయం దేవ ప్రయత్నేన కృతం మయా, తేన పాపాని సర్వాణి
నాశయాశు మమాన్వయ. ప్రదక్షిణమ్. వ్యక్తావ్యక్తస్వరూ
పాయ సృష్టిస్థిత్యంతకారిణే, ఆదిమధ్యాంతహీనాయ విష్టరశ్ర
వసేనమః నమస్కరోమ్యహం భక్త్యా సర్వపాపహరావ్యయ, కు
రుమే సఫలం జన్మత్వత్పాదామ్భోజవందనాత్. నమస్కారాన్.
లక్ష్మీశ సర్వలోకేశ సర్వసంపత్ప్రదో భవ, గృహాణార్ఘ్యం మ
యా దత్తం కృపయా పరయా ముదా. ప్రసన్నార్ఘ్యమ్. దేవ
దేవ జగన్నాథ సృష్టిసంహారకారక, శరణం త్వాం ప్రపన్నోఽ
స్మి త్రాహి మాం పురుషోత్తమ. నిమగ్నోఽస్మి మహాఘోరే
సంసారే దుఃఖసాగరే, మాముద్ధర హృషీకేశ భోభో భవభ
యాపహ. ప్రార్థనా. అమాసోమపూజా. అమాయై చ నమస్తు
భ్యం సోమాయ చ నమోస్తుతే, ఉభయోః సంగమే విష్ణుపూ
జాఫలమవాప్నుయాత్. అమాయై సోమాయచ నమః సర్వో
పచారార్థే గంధాక్షతపుష్పధూపదీపనైవేద్యాదీని సమర్ప
యామి. అనేన మంత్రేణ షోడశోపచారైః పంచోపచారైర్వా

పూజయేత్. ఇత్యమాసోమపూజా. యస్యస్మృత్యాచ... పూజయా లక్ష్మీనారాయణౌ సుప్రీయేతామ్. అద్యపూర్వోక్త ఏవంగుణ విశిష్టాయామమాయాం శుభతిథౌ కల్పోక్త ఫలసిద్ధ్యర్థం అశ్వత్థమూలేఽముక ద్రవ్యేణ అష్టోత్తరశతప్రదక్షిణాఖ్యం కర్మ కరిష్యే ఇతి సంకల్ప్య. మూలతో బ్రహ్మరూపాయ మధ్యతో విష్ణురూపిణే, అగ్రతః శివరూపాయ వృక్షరాజాయ తే నమః ఇతిప్రతిప్రదక్షిణముచ్చరన్ ఉక్తద్రవ్యం ప్రతిప్రదక్షిణం వృక్షస్యాగ్రే స్థాప్య ఏవమష్టోత్తర ప్రదక్షిణాని కుర్యాత్. తద్ద్రవ్యం బ్రాహ్మణాయ దద్యాత్. వాయనమంత్రః. అశ్వత్థః ప్రతిగృహ్ణాతు అశ్వత్థో వై దదాతి చ. అశ్వత్థః తారకోభాభ్యాం అశ్వత్థాయ నమోనమః అస్మై బ్రాహ్మణాయ శ్రీ లక్ష్మీనారాయణస్వరూపాయ ఇదం ద్రవ్యం అశ్వత్థనారాయణప్రీతిం కామయమానస్తుభ్యమహం సంప్రదదే న మమ. దేవస్య... గృహ్ణామి ఇతి పూజావిధిః

అథ కథా.

శరతల్పగతం భీష్మముపగమ్య యుధిష్ఠిరః, [illegible]మో ధర్మాత్మా హితం వచనమబ్రవీత్. ౧. యుధిష్ఠిరః. హతేషు కురుముఖ్యేషు భీమసేనేన కోపినా, [illegible] భూతేషు హతేషు యుధి జిష్ణునా. ౨ దుర్యోధనముఖైస్సర్వై[illegible] జాతోఽస్మాకం కులక్షయః, న సన్తి భువి భూ[illegible] ద్ధాతురాన్వృతే. ౩. అవశిష్టా వయం పంచ వంశే భారతసంజ్ఞకే, ఏకాతపత్రమపిచ రాజ్యం మహ్యం న రోచతే. ౪. జీవితేఽపి జుగుప్సా స్యాన్మృతేనసుగతిః క్వచిత్, దృష్ట్వా సన్తతి విచ్ఛేదం సంతాపోహృదయేఽనిశమ్. ౫. అశ్వత్థామాస్త్ర

నిర్ధగ్ధస్తూత్తరాగర్భసంభవః. అతో మే ద్విగుణం దుఃఖం పిణ్డవిచ్ఛేదదర్శనాత్. ౬. కింకరోమి క్వ గచ్ఛామి పితామహ వదాధునా, యేన సంపద్యతే సద్య స్సంతతి శ్చిరజీవినీ. ౭. భీష్మః. శృణు రాజన్ ప్రవక్ష్యామి వ్రతానాముత్తమంవ్రతం, యస్యానుష్ఠానమాత్రేణ సన్తతిశ్చిరజీవినీ ౮. అమావాస్యా యదా పార్థ సోమవారయుతా భవేత్, తస్యామశ్వత్థ మాగత్య పూజయేచ్చ జనార్దనమ్ ౯. అష్టోత్తరశతం కుర్యా త్తస్మి న్వృక్షే ప్రదక్షిణాన్, తావత్సంఖ్యాన్యుపాదాయ రత్న ధాన్యఫలాని చ. వ్రతరాజమిదం రాజన్ విష్ణోః ప్రీతికరం శుభం, బ్రహ్మాదయస్సురాః ప్రసీదన్తి తదాత్మకాః ౧౦ మూర్తిత్రయాత్మకో౽శ్వత్థః సర్వదేవమయస్తథా, పూజయా వేద వృక్షస్య సర్వేష్టార్థా నవాప్నుయాత్. ౧౧ ఉత్తరాం కారయ ప్రాజ్ఞ గర్భో జీవితమాప్స్యతి, భవిష్యతి గుణైః పుత్త్ర స్త్రిషు లోకేషు విశ్రుతః. శ్రుత్వా పితామహప్రోక్తం ప్రత్యువాచ యుధిష్ఠిరః యుధిష్ఠిరః త్వయోదితం వ్రతరాజాఖ్యంవిస్తరేణ ప్రకాశయ, కేన ప్రకాశితం పూర్వం కేనేదం విహితంవిభో. భీష్మః అస్తి భూమౌసువిఖ్యాతా కాంచీసంజ్ఞా మహాపురీ రజతాచలసంకాశ సౌధసంస్థానై ర్విరాజితా, సువేషై ర్నాగరజనై ర్నారీభిస్సుసేవితా. బ్రహ్మక్షత్త్రియ విట్ఛూద్రైః స్వస్వకర్మరతై ర్వృతా, రూపచాతుర్యయుక్తాభి ర్వేశ్యాభిః సమలంకృతా. అత్ర రాజా మహాసేనో బభూవామితవిక్రమః, తస్మిన్ వసతి భూపాలే జనానన్దకరే శుభే. తస్య రాజ్యే౽వసద్విప్రః దేవస్వామీతి విశ్రుతః, తస్య స్త్రీ రూపసంపన్నా నామ్నా ధనవతీ శుభా. యథార్థనామధేయా సా లక్ష్మీరివ సువిగ్రహా,

తస్యాం సంజనయామాస సప్తపుత్రాన్ గుణాన్వితాన్. ఏకాం దుహితరం రమ్యాం నామ్నా గుణవతీం నృప, కృతోద్వాహాశ్చ తే పుత్రా విహరన్తి యథాసుఖమ్. కన్యైక కుమారికా చాసీదనురూపప్రియార్థినీ, అత్రాన్తరే ద్విజః కశ్చిద్భిక్షార్థం సముపాగతః. దీప్యమానః స్వతేజోభి ర్మూర్తిమానివ పావకః, ద్వారోదేశముపాగత్య ప్రయుయోజాశిషం తదా. దేవస్వామిస్నుషాస్సప్త సముత్థాయ ససమ్భ్రమం, భిక్షాం ప్రత్యేకమానీయ దదుస్తస్మై ద్విజన్మనే అవైధవ్యాశిషం ప్రాదాత్తాభ్యస్సౌభాగ్యసంపదః, తతో గుణవతీమాత్రా ప్రహితా సహ భిక్షయా. విప్రాయ భిక్షాం ప్రదదౌ కృత్వా పాదాభివన్దనం, ఆశిషంచ దదౌ విప్రః శుభే ధర్మవతీభవ. సాపి లబ్ధ్వాగుణవతీ త్వరాన్వి గత్వా యయౌ గృహం, మాత్రే నివేదయామాసచాశిషం తేన యోజితామ్. శ్రుత్వా ధనవతీపుత్రీం కరేధృత్వా ద్విజమాయయౌ, ప్రణతిం కారయామాస పునస్తస్మై ద్విజన్మనే, తథైవాశిషముచ్చార్య పునస్తామభ్యనన్దయత్, శ్రుత్వాఽఽశిషం ధనవతీ సచింతా ప్రత్యువాచ హా. ధనవతి. ప్రసీద భగవన్ విప్ర వచనం మేఽవధారయ, స్నుషాభ్యః ప్రణతాభ్యోఽద్య మే త్వయా దత్తావరాశిషః. అవైధవ్యకరాః పుత్రసుఖసౌభాగ్యదాయకాః, సుతాయాం ప్రణతాయాం మే విపరీతం త్వయోదితం, భద్రే ధర్మవతీ భూయా ఇత్యుదీర్య పునః పునః, ఆశీః ప్రయుక్తా విప్రర్షే కారణం వద సత్వరమ్. ధన్యాసి త్వం ధనవతి ప్రఖ్యాతచరితా భువి, యథాయోగ్యం ప్రయుక్తేయం మయాశీర్దుహితుస్తవ. ఇయం సప్తపదీమధ్యే వైధవ్యం సమవాప్స్యతి, ధర్మాచరణమత్యర్థం కర్తవ్యమనయా శుభే. అతో మయా

శీఘ్రత్త్రైయంశుభే ధర్మవతీ భవ, శ్రుత్వా ధనవతీవాక్యం చింతాకులితచేతనా. ఉవాచ వచనం దీనం ప్రణిపత్య పునఃపునః ధనవతీ. ఉపాయం వేత్సి విప్రేంద్ర వద శీఘ్రం. దయాం కురు, అపాయం వేత్సి చేద్విప్ర కిం కరోమి దయానిధే. ద్విజః. యదాఽఽగతా భవేత్సోమా గృహే వై తవ సున్దరి, తస్యాః పూజనమాత్రేణ భవేద్వైధవ్యనాశనమ్ ధనవతీ, కా సా సోమా త్వయా ప్రోక్తా కా జాతిః కుత్ర సంస్థితా. యస్యా ఆగమమాత్రేణ భవేద్వైధవ్యభంజనం, ఏతద్వద మహాభాగ సకలం విస్తరస్వ మే. ద్విజః. సోమా సా రజకీ జాత్యా స్థితిస్తస్యాశ్చ సింహళే, సా చేదాయాతి తే వేశ్మ భవేద్వైధవ్యభఞ్జనం, ఇత్యుక్త్వా బ్రాహ్మణోఽన్యత్ర గతో భిక్షాప్రతీక్షయా, ధనవత్యపి పుత్త్రేభ్యః ప్రోవాచ వచనం తదా, ఇయం దుర్లలితా పుత్త్రాః స్వసా గుణవతీ శుభా, సోమాగమనమాత్రేణ భవేదస్యా వైధవ్యభఞ్జనమ్. యస్యాస్త్వే భక్తిః పితరి మాతృస్వసగౌరవం, స ప్రయాతు సహ స్వస్రా సోమాం మానయితుం ద్రుతమ్. పుత్త్రా ఊచుః జ్ఞాతం మాత స్తవ స్వాన్తం పుత్త్రీస్నేహవశంగతమ్. యాత దేశాంతరం పుత్త్రాః ప్రఖ్యాపయసి దుర్గమం, అన్తరే దుస్తరస్సింధుః శతయోజనవిస్తరః, అశక్యం గమనం తత్ర న క్షమా గమనే వయమ్ దేవస్వామ్యభ్యువాచ — అపుత్రస్సప్తభిః పుత్త్రైరహం యాస్యామి సింహళేహమ్. ఆనయిష్యామి తాం సోమాం పుత్త్రీవైధవ్యనాశినీమ్ ఏవం వాదిని సక్రోధే దేవస్వామిని తత్క్షణం, శివస్వామీ కనిష్ఠస్తు పుత్త్రః ప్రోవాచ సమ్మతః. తాత మా వద చైవం త్వం రోషావేశవశం గతః, మయి తిష్ఠతి కశ్శోకస్త్వం

ద్వీపం హి సింహళమ్. ఇత్యుక్త్వా సహాయస్థానాయ ప్రణమ్య స శిరసా ముదా, ప్రస్థితః సహితః స్వపుత్ర్యా ద్వీపం సింహళసంస్థితమ్. స కియద్భిర్దినైర్గత్వా తీరం ప్రాప సరిత్పతేః, తస్మిన్నేవ మ్బుధిం తత్ర ప్రయత్నమకరోద్ద్విజః స జనన్యా సహిత స్తస్మిం న్యగ్రోధద్రుమమూలే స్థితే, తత్కోటరే సుఖాసీనా గృధ్రీ [illegible] బాలకాః. తత్రావటతలే స్థిత్వా శాఖాగ్రం నీడం [illegible], శాబకానాం కృతే గృధ్రో గృహీత్వా శిశుభోజనం ప్రాప్తా స్తే శాబకా గృధ్రాద్భోజనం జగృహుర్న [illegible], తత్రస్థా బాలకాన్ గృధ్రీశ్చిన్తాకులితమానసాన్. గృధ్రీ ఉవాచ — కథం న భుఞ్జతే పుత్రా భవన్తః క్షుధితా అపి, అతిస్వాదు లం మాంసం భవద్భ్యోఽర్పితమిదం మయా. వటస్య మూలే [illegible] మానవావత్ర తిష్ఠతః, అభుఞ్జానౌ స్తయోరాగతయో [illegible] హీనమ్. ఏతచ్ఛ్రుత్వా తు గృధ్రీస్తు [illegible], తయోరన్తికమాగత్య వచనం సమభాషత. గృధ్రీ— [illegible] స్తు యువయోః కామో వక్తవ్యోఽత్ర మయా ద్విజ, క్రియతేఽస్మాభిస్తథా విప్ర భోజనం కర్తుమర్హసి. ద్విజ ఉవాచ—సింహళం గన్తుకామో హం జలధేః పారమద్య వై, సోమానయనమిచ్ఛామి పుత్ర్యా వైధవ్యనాశనమ్. గృధ్రీ. త్వామహం పారయిష్యామి జలధేః ప్రాతరేవ హి, సోమాగృహమపి బ్రహ్మన్ దర్శయిష్యామి సింహళే, తతో రాత్ర్యాం వ్యతీతాయాముదితే చ దివాకరే. [illegible] తౌ తు గృధ్రీరాజేన వేగినా, సింహళద్వీపమాగత్య స్థితౌ సోమాగృహాన్తికే. తతః ప్రత్యూషసమయే సమ్మార్జ్యాఙ్గణమణ్డలం, లేపనం చక్రతుస్తస్యా దినే దినే శుభమ్. ఏవం విదధతోస్తత్ర పూర్ణస్సంవత్సరో గతః, స్నుషాః పుత్ర్య

సమాహూయ సోమా పప్రచ్ఛ విస్మితా. మార్జనం లేప
నం కోఽత్ర కరోతి మమ కథ్యతా, ఏకత్రైవాథ జగదుస్సర్వాః
కృత్యమిదం హి నః. తతః కదాచిద్రజకీ నిభృతా సంస్థితా నిశి,
దదర్శ బ్రాహ్మణీం కన్యాం మార్జయన్తీం గృహాఙ్గణమ్.
లిమ్పన్తీమఙ్గణం ప్రాప్తం ఖాదిరం చ శుచివ్రతా, సోమా
పప్రచ్ఛ తాం గత్వా కా త్వం సేవాం కృతవతీ మమ. ఉపతస్థౌ
తదా సోమా మాం బ్రాహ్మణపుత్రికా. సోమోవాచ—
దగ్ధాస్మి! బత! నష్టాస్మి!! బ్రాహ్మణో గృహం మార్జితా. కాం
గతిం బత యాస్యామి పాపాదస్మాదసంశయం, పాపజాతి
రహం ఖ్యాతా రజకీ సర్వథా ద్విజ. కథం త్వం బ్రాహ్మణో
భూత్వా విరుద్ధం మే చికీర్షసే, శివస్వామ్యువాచ—ఏషా
గుణవతీ నామ్నీ స్వసా మమ సుమధ్యమా అస్యాః సప్తపదీ
మధ్యే వైధవ్యం సంప్రపత్స్యతే, తవ సాన్నిధ్యమాత్రేణ
భవేద్వైధవ్యభఞ్జనమ్ అతో హేతోః సహ స్వస్రా పాకకర్మ
కరోమి తే సోమోవాచ—ఇతః పరం న కర్తవ్యం హ్యాయామి
తవ శాసనాత్. ఇత్యుక్త్వా సా సమాగత్య స్నుషాభిః ప్రత్యు
వాచ హ, యః కశ్చిన్మమ గేహేఽస్మిన్ మ్రియతే మానవః
క్వచిత్. తత్రైవ రక్షణీయోఽసౌ యావదాగమ్యతే మయా,
కస్యచిద్వచనాత్క్వాఽపి నైవ దాహ్యః కథంచన. తథేత్యుక్తా
స్నుషాభి స్సా సోమా యాతా మహాంబుధిం, పారముత్తార
యామాస క్షణేన ద్విజపుత్రకా. స్వయమాకాశమార్గేణ
సోత్తతార మహార్ణవం, ప్రాప్తాః కాఞ్చీపురీం సర్వే నిమేషా
త్తత్ప్రభావతః. సోమాం దృష్ట్వా ధనవతీ హృష్టా పూజా
మథాకరోత్, అత్రాన్తరే శివస్వామీ తదా దేశాన్తరాత్స్వ

సుః. సదృశం వరమానేతుం జగామోజ్జయినీం ప్రతి, ఆని
నాయ వరం తత్ర దేవశర్మసుతం సుధీః. బ్రాహ్మణం సర్వశా
స్త్రాణాం గుణినం సదృశం స్వసుః, తతః సా రజకీ సోమా
వైవాహికమథాకరోత్. సులగ్నే చ సునక్షత్రే దేవస్వామి సూ
తు కన్యకాం, దదౌ తస్మై గుణవతీం గుణినే రుద్రశర్మణే.
తతో వైవాహికైర్మన్త్రైర్ధ్యాయమానే హుతాశనే, తయోః
సప్తపదీమధ్యే రుద్రశర్మా మృతస్తథా. రుదన్తి బ్రాహ్మణాః స
ర్వే స్థితా సోమా నిరాకులా, ఆక్రందశ్చ మహానాసీద్విప్రాణా
నాం తత్ర పశ్యతామ్ గుణవత్యై చ సా పుణ్యం వ్రతరాజ
ప్రభావజం, పుణ్యం సంకల్ప్య విధివద్దౌహృత్యన్నిమిత్తకమ్.
రుద్రశర్మాపి తస్మాచ్చ వ్రతరాజప్రభావతః, అసనాస ...
జీవం సుప్తవత్సహసోత్థితః. ఏవం వివాహం నిర్వర్త్య వ్రత
రాజం నివేద్య చ, ఆమన్త్ర్య తాం ధనవతీం సోమా ప్రాయా
ద్గృహం ప్రతి. ఏవం సా రజకీ సోమా జీవయిత్వా ద్విజం ద్వి
జమ్. చచాల హర్ష సంపూర్ణపూర్ణకామా స్వమన్దిరమ్, అత్రా
న్తరే గృహే తస్యాః ప్రథమం తనయా మృతాః. పునస్స్వామీ
మృతస్తస్యా జామాతా చ తతో మృతః ఆగచ్ఛన్త్యాస్తదా
తస్యాః సోమవారాన్వితా తిథిః, అమావాస్యాబభూవాథ పుణ్య
సంజీవినీ తిథిః సా దదర్శ జలోపాన్తే వృద్ధాం కాంచిత్ స్త్రి
యంతదా, తూలభారభరాక్రాంతాం క్రన్దమానాంసుదుఃఖితాం,
వృద్ధోవాచ. అవతారయ మే పుత్రి తూలభారం శిరః స్థితం,
ఏతద్భారభరాక్రాన్తాం క్రన్దమానాం సుదుఃఖితామ్ సోమో
వాచ. అమావాస్యాద్య హే వృద్ధే సోమవారయుతా తిథిః,
తూలకం న స్పృశామ్యద్య నియమోఽయం మయా కృతః.

పునర్దదర్శ యాన్త్రీం సా మూలభారవతీం స్త్రియం, సా చోవాచ తతః పుత్త్రి మూలభారో మహానితి. అవతీర్య క్షణం తిష్ఠ సజ్జే యాస్యామ్యహం తవ, అద్య మూలం తథా తూలం న స్పృశామి కదాచన. తతోఽశ్వత్థతరుం ప్రాప్య నదీతీరభవం శుభం, స్నాత్వా దేవం సముభ్యర్చ్య శర్కరాభిః ప్రదక్షిణాః. సా చకార మహాభాగా తస్మై వాష్టోత్తరం శతమ్. భీష్మః. యదా ప్రదక్షిణాశతం కృతం శర్కరహ స్తయా. తదా జీవితవ స్తస్తేజామాతృపతిపుత్త్రకాః, నగరం శ్రీసమాకీర్ణం తద్గృహం చ విశేషతః. అథ యాతా మహాభాగా సోమా స్వభవనం ప్రతి, జీవితం వీక్ష్య భర్తారం పుత్త్రాన్ జామాతరం తథా. అభిజ్ఞా తాన్ సమాసాద్య జగామ కృతకృత్యతాం, ప్రణిపత్య స్నుషాః సర్వాః పప్రచ్ఛుస్తాం తపస్వినీమ్. మృతా స్తేతనయా దేవి పతిజామాతృ బాన్ధవాః, జీవితా స్తే కథంసోమే మృతా స్తే చ కథం వద. సోమోవాచ-గుణవత్యై మయాదత్తం వ్రత రాజస్య పుణ్యకం, మృతా స్తే తద్విపాకేన పతిజామాతృపుత్త్రకాః తూలకం న మయా స్పృష్టం మూలకంచ తథా స్నుషాః, అశ్వత్థే దేవమభ్యర్చ్య కృతా స్తత్ర ప్రదక్షిణాః. శర్కరాహ స్తయా తత్ర కృతమష్టోత్తరం శతం, జీవితా స్తత్ప్రసాదేన హ్యద్య జామాతృ పుత్త్రకాః సర్వాభిః క్రియతా మద్య వ్రతరాజోవిధానతః, భవిష్యతి నవైధవ్యం సౌభాగ్యం సంభవిష్యతి. స్నుషాస్తాః కారయామాస తథా సోమా వ్రతేశ్వరం, భుక్త్వా భోగాన్బహూన్ స్తత్రపుత్రపౌత్రాదిభిస్సహ. తైశ్చస ర్వైఃపరివృతావిష్ణులోకమవాపసా, ఇత్యేతత్కథితంపార్థవిస్తరేణమయాతవ. యుధిష్ఠిరః. మాహాత్మ్యంవ్రతరాజస్య కోవిధి

ర్యేవ విస్తరాత్, కర్తవ్యం కేన భీష్మేదం నారీభిః పురుషైః
వా. అమావాస్యా యథా పార్థ సోమవారాన్వితా భవేత్,
తదా పుణ్యతమః కాలో దేవానామపి దుర్లభః. ప్రాతరుత్థా
య విధినా స్నానం కార్యం జలాశయే, స్నాత్వా సమ్యఙ్నవే
కౌశేయం పరిధాయ వ్రతీ తతః. గత్వా చాశ్వత్థవృక్షస్య స
మీపం కురునన్దన, అశ్వత్థమూలే కర్తవ్యం విష్ణోస్సమ్యక్ప్రపూ
జనమ్. వ్యక్తావ్యక్తస్వరూపాయ సృష్టిస్థిత్యన్తకారిణే, అనాద్య
న్తహీనాయ విష్టరశ్రవసే నమః ఇతివిష్ణుముఖాన్మన్త్రైః సంపూజ
యేద్విధిపూర్వకం, ఛన్దోమయే వృక్షరాజే సర్వే దేవాః స
మాహితాః మూర్తిత్రయాత్మకశ్చాశ్వత్థ నామ్నా ముని సమా
హ్వయే, పూజితే విశ్వరూపేఽసౌ పూజ్యతే భగవాన్ హరిః.
అశ్వత్థేవో నిషదనం త్వారాత్రే అగ్నిరక్షితా. నమస్కృత్యాశ్వ
త్థే చోర్ధ్వమూలం తద్విష్ణుమన్త్రతః. ఆగ్నేయమపూర్వస్త్వ చేహా
వై బ్రహ్మజజ్ఞానమిత్యపి, పూజయేత్ స్వర్ణసూత్రేణ విష్ణు
సర్వాత్మకం తథా మూలతో బ్రహ్మరూపాయ మధ్యతో విష్ణు
రూపిణే, అగ్రతః శివరూపాయ వృక్షరాజాయ తే నమః. ఏవం
సంపూజ్య దేవేశం పీతవస్త్రాక్షతైః ఫలైః, కుసుమైర్వివిధై
శ్చైవ భక్ష్యభోజ్యైస్తథావిధైః. అశ్వత్థపూజనం కార్యం
ప్రోక్తమన్త్రేణ పాండవ, అశ్వత్థ హుతభుగ్వాస గోవిందస్య
సదాప్రియ. అశేషం హర మే పాపం వృక్షరాజ నమోఽస్తు
తే, ప్రాణిసంజీవక స్వామిన్ భూతావాస వనస్పతే. అశ్వత్థ
రుద్రరూపోఽసి వృక్షరూప నమోఽస్తు తే, ఏవం పూజావి
ధిం కృత్వా తతః కుర్యాత్ప్రదక్షిణాన్. మౌక్తికైః కాంచనై
రౌప్యైర్హీరకైర్మణిభిస్తథా, కాంస్యపాత్రైస్తామ్రపాత్రైర్గృ

ష్యపూర్ణైః పృథక్పృథక్. గృహీత్వా భ్రమణం కార్యం యావ దష్టోత్తరంశతం, సమర్పితంచ యద్ద్రవ్యమర్పయేద్గురవేశుభమ్. సువాసిన్యశ్చ సంపూజ్యాఃసోమాసంతుష్టిహేతవే, దద్యాచ్చాన్నంతు విప్రేభ్యః స్వయం భుంజీత వాగ్యతః ఏష తే కథితో భూప వ్రత రాజనిధిర్మయా, ద్రౌపదీం చ సుభద్రాం చ కారయస్వ తథోత్తరామ్ ఉత్తరాగర్భసంస్థస్తు జీవితం చ లభేచ్చిరాంత్ — యుధిష్ఠిరః యా స్వల్పవిభవా నారీ కాంచనాద్యైర్వినాకృతా, సా కథం లభతే పూర్ణం వ్రతరాజఫలం వద. ఫలైః పుష్పైస్తథా భక్ష్యైర్వస్త్రాద్యైరపి పాండవ, కుర్యాత్ప్రదక్షిణాపత్రం సాపి పూర్ణం లభేత్ఫలమ్ వ్రతమిదమఖిలం నరేన్ద్ర విష్ణోర్వ్యబుధగణస్యచ కీర్తితం మయాద్య, పతిసుతధనమిచ్ఛతి పుంస్త్రీ సహసి కరోతు ఫలాని సన్తు నిత్యమ్. అథోద్యాపనవిధిః. శృణు పార్థ ప్రవక్ష్యామి హ్యుద్యాపనవిధిం శుభం, యం విధా పూర్ణతా స్యాద్వ్రతరాజస్య వైనృప. కారయేత్స్వస్తికం భద్రం తన్మధ్యే కుంభముత్తమం, కృత్వా జాజం సువర్ణస్య పఞ్చరత్నస్య వేదికామ్. తస్మాలే ప్రతిమాం విష్ణోః సౌవర్ణీం చ చతుర్భుజం, లక్ష్మీం వాహనసంయుక్తాం మాషద్వయఫలావధి. బ్రహ్మరుద్రాది దేవానాం యథాశక్తి తు కారయేత్, రిక్తస్య సర్వదేవాత్మా విష్ణురేవ విశిష్యతే ఉపచారైరనన్తైశ్చ యథావిభవవిస్తరైః, నైవేద్యైః పుష్పధూపైశ్చ దీపైశ్చ పరితఃస్థితైః. రాత్రౌ జాగరణంకుర్యాత్ప్రభాతే హోమమాచరేత్, సమిద్భిః పైప్పలాభిశ్చ పాయసేన తిలైస్తథా. ఇదంవిష్ణుర్వ్రితిమన్త్రేణ హుత్వాచ ప్రణవేన చ, విష్ణ్వష్టాక్షరమన్త్రేణ శివపంచాక్షరేణ వా. సర్వదైవతమన్త్రైశ్చ విష్ణుర

త్ర విశిష్యతే, మూర్తిత్రయాత్మకాశ్వత్థవృక్షం ప్రాగ్గాహుతిం చరేత్. ఆచార్యం పూజయేత్పశ్చాద్గాశ్చ దద్యాత్పయస్వినీం, బ్రహ్మాణం వస్త్రభూషాద్యైస్సదస్యం చ ప్రపూజయేత్. బ్రహ్మాణే కలశైశ్చైకో విష్ణోరేకః ప్రధానకః, రుద్రాదిసర్వదేవానాం దశానుగమతః స్మృతాః, ఏవం ద్వాదశ దద్యాద్వై తదశక్తౌ ద్వయం తథా, ఋత్విజోఽత్ర క్రమాత్పూజ్యా ఘృతపాయసభోజనైః ఉపవీతాని వస్త్రాణి తేభ్యో దద్యాచ్చ దక్షిణామ్. ప్రణమ్య దణ్డవద్భూమౌ ప్రార్థయిత్వా విసర్జయేత్. ఏవం ద్వాదశవర్షేషు మధ్యే చాదౌ సమాచరేత్. కృత్వా హ్యుద్యాపనం సమ్యగ్వ్రతరాజఫలం భవేత్. సర్వం నివేదయేత్ప్రీతమాచార్యాయ సదక్షిణమ్ అచ్ఛిద్రం వాచయేత్పశ్చాత్స్వయం భుఞ్జీత వాగ్యతః. ౧౮౦. ఇతి శ్రీభవిష్యోత్తరపురాణే సోమవత్యమావాస్యా వ్రతకథా సంపూర్ణా.

అమావాస్యాసోమవతీవ్రతకథ.

భీష్ముఁడు శరతల్పమున శయనించియుండఁగా ధర్మరాజు భీష్మునికడ కేతెంచి, అతనికి మ్రొక్కి తనకు మేలుగోరి యిట్లనియె. దుర్యోధనుని దురాలోచనలమూలమున భీమార్జునులిద్దరు కోపముచెంది, కౌరవవీరుల ననేకులను, మఱి యితర రాజులను సంహరించిరి. దానివలన మనవంశమునకు క్షీణదశ వచ్చెను. పిన్నలు, పెద్దలు రోగులు తప్పఁ దక్కిన రాజులందఱు గతించిరి. ఈ భారతవంశమునకు మే మైదుగురముమాత్రము శేషించితిమి. ఈ ఏకచ్ఛత్రాధిపత్యము సైతము నాకు రుచింపకున్నది. జీవితమునందును రోఁతపుట్టుచున్నది. మరణమునొంది

నను పుణ్యగతి గలుగుచున్నది లేదు. ఈసంతతిక్షయము తలఁచిన మాకు మనస్సున నోర్వరానివ్యసనంబు గలుగుచున్నది. ఉత్తరయొక్క గర్భము అశ్వత్థామయొక్క యస్త్రముచే మాడ్చి వేయఁబడినది గనుక, ఇఁక వంశము క్షయించునని తలంపు మనసునకు వచ్చుటచే నాకు మిక్కటమున్న వెత రెట్టించు చున్నది. హా హా! నేనిప్పుడేమిచేయుదును? ఎందుఁబోదును! చిరకాల ముండునట్టిసంతతి గలుగుట కుపాయ మేది? చెప్పుము. అని ధర్మజుఁ డడుగఁగా, భీష్ముం డతని కిట్లనియె. "ఓ యుధిష్ఠిరా, తలంచినమాత్రముననే చిరకాలజీవి యగుసంతతి నొసఁగు నట్టివ్రతములలో సత్తమోత్తమం బగువ్రతం బొక్కటి గలదు దానిం గూర్చి చెప్పెద వినుము. అమావాస్య సోమవారముతోఁ గూడవచ్చినతిథినాఁ డశ్వత్థవృక్షముకడ కేఁగి యచ్చట శ్రీమహావిష్ణువు నారాధించి, యావల, నూటయెనిమిది రత్నములనో, పండ్లనో, పువ్వులనో తీసుకొని, యారాగి చెట్టునకుఁ జుట్టును నూటయెనిమిది ప్రదక్షిణములు చేయవలయును.

ఈవ్రతోత్తమము శ్రీమహావిష్ణువునకుఁ బ్రీతినిగలిగించునది. ఈ యుత్తమవ్రతంబు నోఁచినయెడల, బ్రహ్మరుద్రాదులు సంతోషింతురు. అశ్వత్థవృక్షము త్రిమూర్తిస్వరూపమై సర్వదేవమయం బయియుండుటచేత, అశ్వత్థవృక్షమును బూజచేసిన యెడల, జనులయొక్క సర్వాభీష్టములును నెఱవేఱుచున్నవి. ఉత్తరచేత నీవ్రతంబుఁ జేయింపుము. దానిగర్భము ప్రాణములతోనుండఁగలదు. ముల్లోకంబులందుఁ బ్రసిద్ధిచెందినపుత్త్రుఁడు బుట్టఁగలఁడు." అని భీష్ముఁడు పలుకఁగా, ధర్మరాజు పితామహుం జూచి "ఓపితామహా! ఆవ్రతరాజముం గూర్చి వివ

రించి చెప్పుము. ఈవ్రతంబును మనుష్యలోకంబున నెవ్వరు ప్రకటించిరి. ఎవరు మొదట నీనోమును జేసిరి. ఆనతీయవల యును." అని యడుగఁగా భీష్ముఁ డిట్లనియె. కైలాసపర్వతసమం బోలు మిద్దెలు మేడలతో నించిన కాంచీపురి యను పేరుగల సునిశ పట్టణ మొక్కటి గలదు. అచ్చటి స్త్రీపురుషులందఱు చక్కని యలంకారములఁ దాల్చియుందురు. బ్రాహ్మణులు మొదలగు నాలుగువర్ణములవారును తమతమ కార్యములను దప్పక చేయుచు చుందురు. అచ్చట వేశ్యలు రూపలావణ్యములతో నొప్పుచు మన దమచాకచక్యములచే జనులను వశపఱచుకొనుచుందురు. అట్టి కాంచీనగరమును రత్నసేనుండను రాజు సుఖజనరంజక ముగాఁ బాలించుచుండెను. ఆపట్టణమున దేవస్వామి యను నొక బ్రాహ్మణుఁడు గలఁడు. అతనికి లక్ష్మీదేవివలె సౌందర్యవతి యైన ధనవతియను భార్య గలదు. ఆబ్రాహ్మణునికి ఆధనవతియం దేడ్వు రు కొడుకులును అందఱికి కడగొట్టుదిగా నొకకొమరితయుఁ గలిగిరి. కూఁతుపేరు గుణవతి. ఆదేవస్వామి తనకుమారుల కేడ్వురకును వివాహము చేసెను. ఆకుమారులు తమభార్యల తోడ సుఖము లనుభవించుచుండిరి. కొమరితకును యుక్త వయస్సు రాఁగానే దానితల్లిదండ్రులు దానికి తగిన వరుని వెదకుచుండిరి. ఇట్లుండఁగా నొకబ్రాహ్మణుఁడు తనతపోమహి మచే నగ్నిహోత్రమువలెఁ దేజరిల్లుచు నాదేవస్వామి యింటికివచ్చి వాకిట నిల్చుండి యాశీర్వాదముసల్పెను. ఆవెం టనే యేడ్వురుకోడండ్రును లేచి యాబ్రాహ్మణునికి వెవ్వేఱుగా భిక్షముఁ దెచ్చిపెట్టిరి. అప్పు డాబ్రాహ్మణుం డాయేడ్వురు స్త్రీలకును దీర్ఘసౌమంగల్యమును సకలసంపదలును గలుగునట్లు

దీవనలుచేసెను. తర్వాత ధనవతి తనకూఁతురగు గుణవతిని బ్రాహ్మణునికి బిచ్చము పెట్టుమనఁగా గుణవతి యట్లే యా బ్రాహ్మణునికి భిక్షము దెచ్చిపెట్టెను. వెంటనే బ్రాహ్మణుఁడా చిన్నదానిం గూర్చి "ఓ చిన్నదానా! ధర్మాత్మురాల వగుదువుగాక" అని యాశీర్వదించెను. వెంటనే గుణవతి మొగము చిన్నబుచ్చుకొని యింటిలోపలికి వెళ్లి తల్లితో నాబ్రాహ్మణుఁడు దీవించినప్రకారంబుఁ దెలిపెను.

ధనవతి యామాట విని కోమార్తెను జేయిపట్టికొని వచ్చి మరల భిక్షము దెచ్చిపెట్టింపఁగా మరల నా బ్రాహ్మణుఁడు ముందు చేసినయట్లే యాశీర్వాదము చేసెను. అప్పుడు ధనవతి బ్రాహ్మణునిఁ జూచి "ఓ బ్రాహ్మణోత్తమా! నాకొడండ్రేడుగురు నమస్కరించినప్పుడు వారలకు దీర్ఘసౌమంగల్యమును సకలసౌభాగ్యసంపదలును గలుగునట్లు లాశీర్వాదంబు గావించితివి. నాకూఁతురు నమస్కరించినప్పుడుమాత్రము నీవు ధర్మాత్మురాలవు గమ్మని దీవించితివే దీనికిఁ గారణంబు దెలుపఁ గోరెద"నని యడుగఁగా ఆబ్రాహ్మణుఁడు ధనవతింజూచి, "ఓధనవతీ! నేను వారివారివిధికిఁ దగినట్లు దీవించితిని. ఈ నీ కూఁతురు సప్తపదిదినమునే వైధవ్యంబు నొందగలఁదు కావున ధర్మము చేయువలసినది యవశ్యము అది కారణంబుగా ధర్మాచరంబు ముఖ్యమని దీవించితి" నని చెప్పెను. ఆమాటలు విని, ధనవతి మిక్కిలి చింతాక్రాంతురాలై మాటిమాటికా బ్రాహ్మణునికి నమస్కరించి యాబ్రాహ్మణునింగూర్చి "ఓదయానిధీ! నీవపాయంబుమాత్రము తెలిపితివి. నేనేమి చేయుదాననుపాయంబుఁ దెలుపవేఁడెదను" అని యడుగఁగా "ఓ

ధనవతీ! సింహళద్వీపమున సోమ యనుచాకిత యున్నది. దానిని దోడ్కొనివచ్చితి రేని, నీకూఁతురి వైధవ్యంబుఁ దొలఁగు" నని చెప్పి భిక్షాటనమునకై వేఱొకచోటికేఁ బోయెను.

తర్వాత ధనవతి పుత్రులం జూచి "నాయనలారా! సోమ యనుచాకిత సింహళద్వీపంబున నున్నదట దానిం దోడ్కొని వచ్చి, యీమీచెలియలగు గుణవతియొక్క వైధవ్యదుఃఖమును దొలఁగింపుఁడు" అని చెప్పఁగాఁ గొమరులందఱు "తల్లీ! నీ యభిప్రాయం బెఱింగితిమి, నీమనస్సు నీకూఁతునందు మిక్కిలి[illegible] యున్నది. మమ్ము దేశాంతరమునకు వెడలఁగొట్టఁ జూచెదవు. మార్గమధ్యమున దాఁటరానిసముద్రమున్నది. మే మెట్లు దాఁటి పోఁగల"మని చెప్పఁగా అప్పుడు దేవస్వామి నాకేడుగురు పుత్రు లుండియుఁ బుత్రులు లేనివాఁడనే యైతిని. నాపుత్రికయొక్క వైధవ్యంబుఁ దొలఁగుటకై నేనే యాసోమను బిలుచుకొని వచ్చెదనని కోపముతోఁ జెప్పఁగాఁ గడపటికొడుకు శివస్వామి యనువాఁడు "తండ్రీ కోపముచేయకుము. నేనుండఁగాఁ గమకు శ్రమయేల?" అనిచెప్పి తనచెల్లెలిని గుణవతిని దోడ్కొని సింహళద్వీపమునకు బయలువెడలి కొన్నిదినములకు సముద్రపు గట్టుచేరి, సముద్రమును దాఁటుటకై ప్రయత్నించుచును, నప్పాటు తీరంబున విశాలమైన మఱ్ఱిచెట్టునుజూచి, యానాఁటిరేయి యాచెట్టుక్రింద విశ్రమించిరి. ఆ చెట్టునం దొకగ్రద్ద పిల్లఁబెట్టి యుండెను. ఆగ్రద్ద ప్రతిదినము బయటసంచరించి యెరను దెచ్చి తనపిల్లలకుఁ బెట్టుట వాడుక. ఆవాడుకప్రకార మాగ్రద్ద యారాత్రి యెరతెచ్చి పిల్లలకుఁ బెట్టఁగా నవి యాయెరను

దినవయ్యెను. అప్పుడు వానితల్లి మీరేల నేను దెచ్చినయెరను దినరైతిరి యని యడుగఁగా, ఆకూనలునుతల్లినిజూచి, "తల్లీయీ చెట్టుక్రింద నిద్దఱుమానవులున్నారు. వారు భోజనములేక పస్తు పడియుండఁగా, మే మెట్లుభోజనంబుచేయఁగలవార"మనిచెప్పిరి. అంతట నాగ్రద్ద దయాళువై క్రిందకి దిగివచ్చి, "ఓ విప్రా! మీ యిష్టము నేనెఱిఁగితిని. మీకార్యము సాధించెదను" అని చెప్పఁగా, శివస్వామి గ్రద్దంజూచి, "నేను సముద్రమునుదాఁటి, సింహళద్వీపముచేరి, నా చెలియలివైధవ్యంబుఁ బోకార్చుటకై సోమయనుదానిం బిలుచుకొని రాఁగోరుచున్నాను" అని చెప్పఁగా, గ్రద్దయు, "ఓ బ్రాహ్మణోత్తమా! నేను తెల్లవాఱిన తర్వాత మిమ్ములను సింహళమునకుఁ గొనిపోయి, సోమయొక్క గృహమును జూపించెదను" అని చెప్పి తనకూన లుండుగూటికి వెళ్లెను. ఆ బ్రాహ్మణుఁడును, వాని చెలియలును రాత్రి యచ్చట శయనించియుండిరి. మఱునాఁటి యుదయమున, ఆగ్రద్ద యా బ్రాహ్మణుని, వాని చెలియలిని సింహళద్వీపంబునకుఁ గొనిపోయి సోమ యను చాకిత యింటి వాకిలిం జూపెను. వారా సోమయింటిని జూచినది మొదలు ప్రతిదినమును తెల్లవాఱునంతలోపల ఆ సోమయింటి వాకిలి పెంటయూడ్చి, పేన్నీళ్లుచల్లి ముత్తెలలికి పోవుచుండిరి. ఇట్లు వారొక్క సంవత్సరము ప్రతిదినము సోమ యింటివాకిటిపని సేయుచుండిరి. తర్వాత సోమ తనకొడుకులను కోడండ్రను జూచి, మీరెవరీలాగు ప్రతిదినము వాకిలిపని చేసి, నీరుచల్లి ముగ్గులు పెట్టిపోవుచున్నారని యడుగఁగా, అవియెల్ల మా కార్యములనియే వారు చెప్పిరి. తర్వాత, సోమ నిక్కంబు గనిపెట్టుటకై కదలక యొకమూల నిలచియుండి, తనయింటి

వాకిలి ముంగిలి యూడ్చుచుండు గుణవతిని, ముంగిలి యలుకుచుండు శివస్వామిని జూచి మీరెవ్వరు? ఇట్లేల పని చేయుచున్నారని యడిగెను. "మేము బ్రాహ్మణుల చిన్న వాండ్రము" అని వారుచెప్పిరి. "అక్కటా! యేమియన్యాయము! మీరు బ్రాహ్మణులరై యుండి నాయింటివాకిటఁ బని చేయుచుందురేని, నే నీపాపమునుండి యెట్లు విముక్తురాలనగుదును. నే నేగతిఁ బడిపోవుదునో! నేనో హీనకులం బగు చాకలిజాతిదానను. మీరు బ్రాహ్మణులై యుండియు నేలయిట్లు విపరీతంబునడచుకొందు" రని యడుగఁగా, శివస్వామి యిట్లనియె "ఓ చాకితా! ఇది గుణవతి యనుపేరుగలది. నాకుఁ జెలియలు. ఇది సప్తపదీమధ్యముననే వైధవ్యంబు నొందఁగలదు. ఆవైధవ్యంబు వోలఁగుటకై నీవు సన్నిధానంబుననుండుట యవశ్యము. కావున నిన్నుఁదోడ్కొనిపోవవచ్చి, యిట్లు లీయుద్యమమ్ముఁ జేయుచున్నా"మని యాశివస్వామి చెప్పఁగా, సోమ వారింజూచి "మీ యిష్టప్రకారము వచ్చెదను" అని చెప్పి, లోపలికివచ్చి తనకోడండ్రనుజూచి, మీరు నేను వచ్చువంతఁ దనుక మనయింట నెవ్వరైన మృతినొందినను వారిని దహింపక యొక్కచోట నిలువుగా నుంచి కాపాడుఁడు. అని యానతిచ్చి, యచ్చటినుండి వెడలి వచ్చి, వారిని సముద్రమును దాఁటించి తాను ఆకాశమార్గమున సముద్రమును దాఁటివచ్చి యొక్కనిమిషములోపల కాంచీపురంబు చేరెను. వారట్లు చేరఁగానే, ధనవతి సంతుష్టాంతరంగురాలయి సోమను బహుభంగుల మర్యాదలు గావించెను.

తర్వాత శివస్వామి తనచెలియలికిఁ దగినవరుం వెదకుటకై దేశాంతరమున కేఁగి యుజ్జయినీనగరంబుఁ జేరి యచ్చట

దేవశర్మకుమారుఁడయిన రుద్రశర్మ యనువానిని దోడితెచ్చి, శుభముహూర్తమున గుణవతి నాతనికిచ్చి వివాహము చేయింప నిశ్చయించెను. సోమయు దగ్గఱనుండి వివాహము జరిపించెను. అప్పుడు శుభలగ్నమున శుభముహూర్తమున దేవస్వామి తన కూఁతురు గుణవతిని రుద్రశర్మకుఁ గన్యాదానంబు చేసెను. తర్వాత వివాహప్రధానహోమంబు జరుగుచుండఁగా, సప్తపదీమధ్యమున రుద్రశర్మ మృతినొందెను. అప్పుడు బంధువులందఱు విలపించిరి. సోమమాత్రము నిశ్చలమనస్కురాలై యుండెను. ఆ వివాహమహోత్సవంబు చూడవచ్చిన వారందఱు ఆబాలగోపాలముగా గగ్గోలుగావించిరి. ఆసోమ వెంటనే మరణమునుంబోఁగొట్టు వ్రతరాజప్రభావంబువలని ఫలంబును సంకల్పము చేసి గుణవతికొసఁగెను. రుద్రశర్మయు నావ్రతరాజప్రభావంబువలన జీవితుఁడై నిద్ర లేచినవానికైవడి లేచి కూర్చుండెను సోమయు నిర్విఘ్నంబున వివాహంబు నెఱవేర్చి, వ్రతోత్తమమయిన యమావాస్యాసోమవతీవ్రతంబు వారికుపదేశించి, తనగృహంబునకు బయలుదేఱెను. ఇట్లు సోమ మృతుఁడయిన బ్రాహ్మణుని బ్రతికించి సంపూర్ణమనోరథంబుతో వచ్చునంతలోపల దాని యింట మొదటఁగొడుకులును తర్వాత భర్తయు నటుతర్వాత నల్లుఁడును మృతినొందిరి. ఆసోమ తననివాసమునకు వచ్చుచుండఁగా, చచ్చినవారిని బ్రతికించునట్టి సోమవారయుతమైన యమావాస్య వచ్చెను. అప్పుడు మార్గమధ్యమున నొకముసలిది కనఁబడి, "ఓయమ్మా! నే నీదూదిమూటను మోయఁజాలకున్నాను. దీనిని గొంచెము దింపుము" అనెను. సోమయు "ఓ ముసలిదానా! నేఁడమావాస్యాసోమవారము. నేను నేఁడు

దూదినిముట్టను. ఈలాటినియమంబు పూనితిని" అని చెప్పి, పిమ్మట కొంతదవ్వేఁగఁగా మఱియొక్కస్త్రీ కనఁబడి పన్నిగ్గంగినిపించుచు గంపనెత్తికొనిపోవుచు, సోమనుజూచి దీనిని గొంపోవుము సాయము మని యడిగెను. సోమయు ముందటివలెనే యుత్తరము చెప్పి నదీతీరంబుచేరి, యచ్చట స్నానంబుచేసి యచ్చటనున్న యశ్వత్థ వృక్షమూలమున శ్రీమన్నారాయణమూర్తి నారాధించి దూదిలేక తాళ్లుగొని నూటయెనిమిది ప్రదక్షిణంబులు గావించెను. ఎప్పుడు సోమ తాళ్లఁగైకొని యశ్వత్థవృక్షమునకుఁ బ్రదక్షిణము చేయ నారంభించెనో యప్పుడే యా సోమయొక్క కొడుకులు, మగఁడు, అల్లుఁడును లేచి కూర్చుండిరి. సద్గృహమంతయు కాంతితో నిండియుండెను. అందును, వారి యిల్లు సౌభాగ్యసంపదంబులతోఁ దులతూఁగుచుండెను. తర్వాత భాగ్యవతియగు సోమ తనయిల్లుచేరి తనకొడుకులు, మగఁడు, అల్లుఁడు పునర్జీవితులైనవార్త విని మిక్కిలి సంతోషము నొందెను. తర్వాత కోడండ్రందఱు అత్తగారికి నమస్కరించి "అమ్మా! మీకొడుకులును మామామగారును మాయల్లుఁడును మృతులైరి. మృతులైనవార లెట్లు మరల సజ్జీవితులైరి? మాకుఁజెప్పవే" యని యడుగఁగా, సోమ కోడండ్రనుజూచి "నేను ప్రయాగ ప్రభావంబువలనిపుణ్యము గుణవతికొసఁగితిని కావున నాపతి పుత్రజామాతలు మృతులైరి. నేను మరలివచ్చునప్పుడు అమావాస్యాసోమవాసరము రాఁగా నేను దూఁది ముట్టఁగిని దాఁకక యశ్వత్థవృక్షముకడకేగి లక్ష్మీనారాయణులం బూజించి నూటయెనిమిది ప్రదక్షిణంబులు గావించితిని. ఆశ్రీమన్నారాయణుని ప్రభావంబుచే నాపతిపుత్రజామాతలు పునర్జీవితు

లైరి. ఓకోడండ్రారా! మీరందఱీవ్రతంబుఁ బట్టుఁడు. మీకు దీర్ఘసౌమంగల్యమును, సౌభాగ్యమును గలుగఁగలదు" అని చెప్పి వారిచేత నావ్రతంబు చేయించి, పెక్కువిధంబులయిన సుఖంబు లనుభవించి, యంతకాలమున వారందఱితోఁ గూడ వైకుంఠముఁ జొచ్చెను. ఓ ధర్మనందనా! నే నీవ్రతప్రభావంబు విస్తరించి చెప్పితిని. నీవట్లు చేయుమని భీష్ముఁడు ధర్మరాజుతోఁ జెప్పఁగా, ధర్మరాజును మరల భీష్మునిఁ జూచి, పితామహా! ఆవ్రతరాజమునకు విధియెట్లు? మహిమయెట్టిది? పురుషులా? లేక స్త్రీలా యీవ్రతంబు చేయవలసినది? నాకు విస్తరించి చెప్పు మని యడుగఁగా, భీష్ముఁడిట్లనియె. "ధర్మనందనా, అమావాస్య యొక్కఁడు సోమవారముతోఁ గూడివచ్చునో, ఆదినము మహా పుణ్యదినము. అట్టికాలము దేవతలకుఁ గూడ దొరకుట యరుదు. వ్రతము చేయువారు తెల్లవాఱఁగా నే లేచి, విధిపూర్వకముగా స్నానమాచరించవలెను తర్వాత నూతనముతో పట్టుబట్టలు కట్టు కొని, యశ్వత్థవృక్షముకడకుఁ బోయి, యశ్వత్థవృక్షమూలమును నంటు "వ్యక్తావ్యక్త...నమః" అను మంత్రముతో విష్ణ్వాదిదేవ తలను బూజించి, తర్వాత. 'అశ్వత్థేవో నిషదనమ్' "అగ్నాత్రే అగ్ని రస్తుతే" "నమశ్శృగ్రస్య తే రుద్రాయ" "ఊర్ధ్వమూలమధశ్శా ఖం" "తద్విష్ణోః పరమంపదమ్" "ఆత్వావహాస్తు హృదయస్యచే తసః" "దేవాస్సై యదగ్నియజ్ఞైసగ్వత" "బ్రహ్మజజ్ఞానం ప్రథమం పుర స్తాత్" "మూలతో బ్రహ్మ...తే నమః" ఇత్యాదిమంత్రములచే దేవదేవుఁడగు శ్రీమన్నారాయణమూర్తిని బూజించి, తర్వాత త్రిమూర్తిస్వరూపం బయిన యశ్వత్థవృక్షమును "అశ్వ త్థ...నమోఽస్తుతే. ప్రాణిసంజీవక...నమోస్తుతే" అను

మంత్రములచే నారాధించి, ముత్యములు, వెండి, బంగారు
నాణెములు, పచ్చలు, రవలు, భక్ష్యభోజ్యములతో నిం
డిన తామ్రకాంస్యలోహపాత్రములు మొదలగువానిం గైకొని
నూటయెనిమిది ప్రదక్షిణములు చేయవలెను. నొక్కొక్క ప్రదక్షి
ణము చేయునపుడు నొక్కొక్కటి వస్తువును సమర్పించవలెను,
తర్వాత నానూటయెనిమిదింటిని గురుపత్నికి సదక్షిణాతాంబూ
లముతోడ నొసంగవలయును. పిమ్మటయొక్క ప్రతిమకు షోడశోప
చారములను గంధపుష్పదీపతాంబూలాదులతో పూజింపవలయును.
తర్వాత శక్తికొలఁది బ్రాహ్మణసంతర్పణంబు గావించి,
తర్వాత తానును మౌనముతో భుజింపవలయును. ధర్మనందనా!
యీవ్రతోత్తమవిధానంబు నీకెఱుంగఁజెప్పితిని. నీవీవ్రతంబును
ద్రౌపది సుభద్ర యుత్తరలచేత నోమించుము. ఉత్తరా
గర్భమందున్నవాఁడు చిరకాలజీవియై యుండును" అని భీష్ముఁడు
సెప్పఁగా, ధర్మనందనుఁడు భీష్మునిం గాంచి, కొంచెపాటి ధనము
గలస్త్రీ బంగారు మొదలగునవి లేనిచో నెట్లు వ్రతంబు
యొక్క పూర్ణఫలంబు నొందునని యడుగఁగా, "అట్టి స్త్రీ
పండ్లు, పూవులు, భక్ష్యములు, వస్త్రములు మున్నగునవి
వేయుచుఁ బ్రదక్షిణంబు సేసి యావ్రతముయొక్క పూర్ణఫలంబు
నొందును. ఓ నరేంద్రా! సకలదేవతలును, ముఖ్యముగా
మహావిష్ణువును ప్రీతిజెందునట్టి యీవ్రతంబును నేను నీకుఁ
జెప్పితిని. ధనధాన్యసంపదను, పతిసౌభాగ్యమును, పుత్ర
పౌత్రాభివృద్ధిని గోరునట్టి ముత్తైదువ లీవ్రతంబులు చేసిరేని,
సకలవిధములైనఫలంబుల నొందుదురు.

ఉద్యాపనవిధి.

ఓధర్మరాజా, ఈవ్రతమున కుద్యాపనవిధి చెప్పెదను వినుము. నోముపట్టి యుద్యాపనము చేయనియెడల, వ్రతంబు పూర్తిగానేరదు. ఓయుధిష్ఠిరా, సర్వతోభద్రమండల మేర్పఱచి, దానినడుమ కలశమునుస్థాపించి, బంగారుతో అశ్వత్థవృక్షమును జేయించి, రత్నములతోఁ దిమ్మనొక్కదానిని జేయించి, చతుర్భుజుం డగువిష్ణుప్రతిమయు, లక్ష్మీదేవిప్రతిమయు రెండును గురిగింజలయెత్తుకు తగ్గనీక, పలమెత్తువఱకు నుండు నట్లు లక్ష్మీనారాయణ ప్రతిమను జేయించవలయును. మఱి బ్రహ్మరుద్రాదిదేవతలకు శక్తిలోపము లేకుండఁ బ్రతిమలను జేయింపవలెను. అన్నిప్రతిమలు చేయింప శక్తిలేని యెడల, లక్ష్మీనారాయణప్రతిమ యొక్కటి చేయించిన నదియే సకల దేవతలకు ప్రీతికరము. అట్లు కలశస్థాపన చేసి, షోడశోపచారపూజలు గావించి, రాత్రి జాగరణము చేసి, మఱునాఁడు నియమమున అశ్వత్థసమిధలతోను, పాయసముతోను, తిలలతోను, "ఇదం విష్ణు ర్విచక్రమే" అను మంత్రముతోఁగాని, ప్రణవముతోఁగాని, అష్టాక్షరితోఁగాని, పంచాక్షరితోఁగాని, సకల దేవతాస్తోత్రము లగు మంత్రములతోఁగాని హోమంబు చేయవలెను. విష్ణుస్తోత్రరూపమంత్రమే మిక్కిలి శ్రేష్ఠము. ఆహోమ మైనతర్వాత త్రిమూర్తిస్వరూపుం డగు అశ్వత్థనారాయణస్వామిం గూర్చి హోమంబుచేసి, తర్వాత పూర్ణాహుతి చేయవలయును. తర్వాత ఆచార్యునిఁ బూజించి, గోదానంబుచేసి, బ్రాహ్మణులను వస్త్రాభరణాదులచే ప్రీతులం గావించి, సదస్యునిఁ బూజింపవలయును. బ్రహ్మ కొక్కకలశ

మును, విష్ణువున కొక్కకలశమును ముఖ్యముగా నుంచవల యును. తక్కినరుద్రాదిదేవతలకు శక్తిననుసరించి, పంచపాత్రంబు గాని, లేక దానిలో సగముగాని, దానికి శక్తిలేనియెడల రెండుకలశములనైనంగాని యుంచవలయును. తర్వాత ఋత్విక్కులకు వస్త్రసమేతంబుగా భోజనంబు పెట్టి వస్త్ర, యజ్ఞోపవీత దక్షిణాతాంబూలముల నొసఁగి, వారిని సంతుష్టులంజేసి, వారికి సాష్టాంగముగాఁ బ్రణమిల్లి, వారిని బంపవలయును. ఇట్లు పండ్రెండుదినము లీవ్రతంబు సేయుచుండి సంవత్సరాంతలోపల నొకటఁగాని, నడుమఁగాని యుద్యాపనంబు గొప్పగాఁ గావించి, మండలము మొదలగువాని నాచార్యున కొసఁగి, యతనిచేత దీవనలు పొందవలయును. తర్వాత తానును మౌనముతో భుజింపవచ్చును. అని భీష్ముఁడు ధర్మరాజునకు అమావాస్యాసోమవతీవ్రతరాజప్రభావంబు చెప్పఁగా, నతఁడుత్తర మొదలగువారిచే నావ్రతంబు సేయించినందున నుత్తరాగర్భసంభూతుఁడు జీవితుఁడై యుత్తరోత్తరాభివృద్ధి నందెను. అని సూతుఁడు శౌనకాదిమహర్షులకుఁ జెప్పెను.

ఇది శ్రీభవిష్యోత్తరపురాణాంతర్గత
అమావాస్యాసోమవతీవ్రతకథ
సంపూర్ణము.

కృష్ణాష్టమీవ్రతము.

* ప్రాతః కృతనిత్యక్రియః ప్రాఙ్ముఖో దేశకాలౌ సంకీర్త్య
తత్తత్కాలే సప్తమ్యాదిసత్త్వేఽపి ప్రధానభూతామష్టమీమేవ
సంకీర్త్య శ్రీకృష్ణప్రీత్యర్థం జన్మాష్టమీవ్రతం కరిష్యే, జయ
న్తీయోగసత్త్వే జన్మాష్టమీవ్రతం జయన్తీవ్రతం చ కరిష్యే.
ఇతి సంకల్పయేత్. తామ్రపాత్రే జలం గృహీత్వా. వాసు
దేవం సముద్దిశ్య సర్వపాపప్రశాన్తయే, ఉపవాసం కరిష్యామి
కృష్ణాష్టమ్యాం నభస్యహమ్. తదశక్తౌ ఫలాని భక్షయిష్యా
మీత్యాది. ఆజన్మమరణం యావద్యన్మయా దుష్కృతం
కృతం, తత్ప్రణాశాయ గోవిన్ద ప్రసీద పురుషోత్తమ. ఇతి
పాత్రస్థం జలం క్షిపేత్.

తతః సువర్ణరజతాదిమయ్యా మృణ్మయ్యా వా భిత్తిలిఖి
తా వా ప్రతిమాః యథాకులాచారం కార్యాః. తా యథా—

---

* ప్రాతఃకాలమున లేచి స్నానాదిక్రియలు నిర్వర్తించుకొని, తూర్పు
మొగముగాఁ గూర్చుండి, సప్తమ్యాది తిథులున్నను, అష్టమియే ముఖ్యము
గనుక, అష్టమి యని చెప్పుకొని కృష్ణాష్టమీవ్రతముం జేసెదనని సంకల్పము
చేయఁబోవుచున్నానని సంకల్పము చేయవలయును. జయంతియుండెనేని,
జయంతీవ్రతమునుగూడఁ జేసెదను అని సంకల్పము చేయవలయును. తర్వాత
తామ్రపాత్రమునం దుదకము నుంచికొని, "సర్వపాపములు క్షయించునిమి
త్తమై వాసుదేవు నుద్దేశించి యుపవాసం బుండెదను" అనియు శక్తిలేనియెడ,
ఫలాహారము గైకొనియుండెద" ననియు సంకల్పము చేసి, యాజలము పాఱఁ
బోయవలయును. తర్వాత శక్తికొలఁది బంగారు, వెండి, తామ్రము మొద
లగు లోహములతోఁగాని, మంటితోఁగాని ప్రతిమలను జేయింపవలెను.
లేదా, గోడయందు వ్రాయింపవలయును. అదెట్లనఁగా:—దేవకి పాన్పునఁ

పర్యంకే ప్రసుప్తదేవక్యాః స్తనం పిబన్తీం శ్రీకృష్ణప్రతిమాం నిధాయ జయన్తీసత్త్వే త్వన్యదేవక్యా ఉత్సఙ్గే ద్వితీయాం శ్రీకృష్ణమూర్తిం నిధాయ పర్యఙ్కస్థదేవకీచరణ సంవాహన పరాం లక్ష్మీం నిధాయ భిత్త్యాదౌ ఖడ్గధరం వసుదేవం నన్ద గోపీగోపాలాన్ లిఖిత్వా ప్రదేశాన్తరే మంచకే ప్రసూతాం కన్యయా సహ యశోదాప్రతిమాం పీఠాన్తరే వసుదేవ, దేవకీ, నంద, యశోదా, శ్రీకృష్ణ, రామ, చండికాశ్చైతాస్తు ప్రతిమాః స్థాపయేత్. ఏతావత్ప్రతిమాకరణాశక్తౌ వసుదేవాది చండికాన్తాః ప్రతిమాః సప్త వా యథాచారం యథాశక్తి వా కృత్వా అన్యాం సర్వాః యథాయథం ధ్యాయేత్. తతో నిశీథాసన్న ప్రాక్కాలే, స్నాత్వా, ఆచమ్య, ప్రాణానాయమ్య శ్రీకృష్ణప్రీత్యర్థం సపరివార శ్రీకృష్ణపూజాం కరిష్యే. ఇతి సంకల్ప్య. న్యాసాన్ కలశశంఖాదిపూజాంతం నిత్యవత్కృత్వా ధ్యాయేత్. పర్యంకస్థాం కిన్నరాద్యైరుపాసితాం ధ్యాయేత్తు దేవకీం, శ్రీకృష్ణం బాలకం ధ్యాయేత్ పర్యంకే స్తనపాయినం. శ్రీవత్సవక్షసం శాన్తం నీలోత్పలదళచ్ఛవిం, సంవాహయన్తీం

బరుండియుండఁగా, కృష్ణుఁడు స్తన్యపానము చేయుచున్నట్లును, జయంతియైనచో యెడల మఱియొక్క కృష్ణప్రతిమను ముందటివలె మఱియొక్కటి యుంచి, దేవకికిఁ గాళ్లుపట్టుచున్నట్టు లక్ష్మీప్రతిమను, గోడమొదలగువానియందు ఖడ్గమును దాల్చినవసుదేవుని, గోపికా గోపులను, చిత్తరువు వ్రాయించి, మఱియొక ప్రదేశమున మంచము పుట్టినకన్యతోడ యశోదను మఱియొకపీఠముపై వసుదేవ, దేవకీ, నంద, యశోదా, శ్రీకృష్ణ, బలరామ, చండికల ప్రతిమలను వ్రాయించవలయును. ఇన్ని ప్రతిమలు చేయింప శక్తి లేనప్పుడు వసుదేవుఁడాదిగా చండికవఱకు గలయేడు ప్రతిమలను ఆచారానుసారముగాను, శక్త్యనుసారముగాను జేయించి, అన్నిటిని ధ్యానింపవలెను.

దేవక్యాః పాదౌ ధ్యాయేచ్చ తాం శ్రియమ్. ఏవం ధ్యాత్వా.
సహస్రశీర్షా... దేవక్యై నమః ఇతి దేవకీమావాహ్య, మూల
మన్త్రేణ శ్రీకృష్ణాయ నమః శ్రీకృష్ణమావాహయామీతి
ఆవాహ్య, లక్ష్మీం చావాహ్య, దేవక్యై వసుదేవాయ యశో
దాయై నన్దాయ కృష్ణాయ రామాయ చండికాయై ఇతి
నామభిరావాహ్య లిఖితాంశ్చ దేవతాః సంకల్పితనానాదేవతాభ్యో
నమః ఇత్యావాహ్య, (మూలమన్త్రేణ సూక్తేన వా అత్రా
వాహితదేవక్యాదిపరివారదేవతాసహిత శ్రీకృష్ణాయ నమః
ఇత్యాసన, పాద్య, అర్ఘ్య, ఆచమనీయ, అభ్యంగస్నానాని
దత్వా పంచామృతస్నానాన్తే చందనేనానులేపయేత్. శుద్ధో
దకాభిషేకాన్తే వస్త్ర, యజ్ఞోపవీత, గంధ, పుష్పాణి ధూప
దీపౌ చ, "విశ్వేశ్వరాయ విశ్వాయ తథా విశ్వోద్భవాయ చ,
విశ్వస్య పతయే తుభ్యం గోవిందాయ నమోనమః. యజ్ఞేశ్వరా
య దేవాయ తథా యజ్ఞోద్భవాయ చ, యజ్ఞానాం పతయే నాథ
గోవిందాయ నమో నమః" ఇతి మన్త్రాభ్యాం మూలమన్త్రాది
సముచ్చితాభ్యాం దద్యాత్. "జగన్నాథ నమస్తుభ్యం సంసార
భయనాశన, జగదీశాయ దేవాయ భూతానాం పతయే
నమః" ఇతి నైవేద్యమ్ మూలమన్త్రాదికం సర్వత్ర యో
జ్యమ్. తాంబూలాదినమస్కారప్రదక్షిణ పుష్పాంజల్యంతం
కార్యమ్) అథవా ఉద్యాపనప్రకరణోక్తవిధినా పూజా!
సా యథా. ఉక్తప్రకారేణ ధ్యానావాహనే కృత్వా. పురుష ఏ
వేదగ్ం...మితి. దేవా బ్రహ్మాదయో యేచస్వరూపంనవిదుస్తవ,
అతస్త్వాం పూజయిష్యామి, మాతురుత్సంగవాసినమ్. ఆసనమ్.
ఏతావానస్య...దివి. అవతారసహస్రాణి కరోషి మధుసూదన,

ఉత్తిష్ఠంతు భూతపిశాచాః ఏతే భూమిభారకాః,
ఏతేషామవిరోధేన బ్రహ్మకర్మ సమారభే.

అని యుదకమును తనకు చుట్టు చల్లవలయును.

యం, రం, లం, వం అని స్మరించుచు, కుడిముక్కుతో వాయువును నెమ్మదిగా పీల్చి, ఎడమముక్కుతో విడువవలయును. అట్లే ఎడమముక్కుతో వాయువును పీల్చి, కుడిముక్కుతో విడువవలయును.

పంచాశత్కోటివిస్తీర్ణమహీమండలే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే, మేరోర్దక్షిణదిగ్భాగే, శ్రీశైలస్యేశాన్య దిగ్భాగే, కృష్ణాగోదావర్యో ర్మధ్యదేశే, శోభనగృహే, గోబ్రాహ్మణ హరిహరచరణసన్నిధౌ, శ్రీమహావిష్ణోరాజ్ఞయా, ప్రవర్తమానస్య అద్య। బ్రహ్మణః ద్వితీయపరార్థే, శ్వేతవరాహ కల్పే, అష్టావింశతితమే కలియుగే, ప్రథమపాదే, వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన...సంవత్సరే...అయనే...ఋతౌ...మాసే...పక్షే...తిథౌ...వాసరే శుభనక్షత్రే శుభయోగే శుభకరణే, శ్రీమతః...గోత్రస్య...శర్మణః ధర్మపత్నీ శ్రీమతీ...గోత్రవతీ...నామధేయవతీ, అహం మమోపాత్త దురితక్షయద్వారాయావజ్జీవసౌమంగల్యసిద్ధ్యర్థం, పుత్రపౌత్ర సంపత్సౌభాగ్యసిద్ధ్యర్థం మమ వివాహ ప్రథమవర్షాదిపంచమవర్ష

పర్యంతం శ్రీ మంగళగౌరీవ్రతం కరిష్యే అద్య శ్రీమంగళ గౌరీదేవతాముద్దిశ్య శ్రీ మంగళగౌరీదేవతాప్రీత్యర్థం సంభ వద్భిర్ద్రవ్యైః, సంభవతా నియమేన ధ్యానావాహనాదిషోడ శోపచారపూజాం కరిష్యే.

అని సంకల్పోదకమును విడువవలయును.

కలశపూజా.

తదంగకలశారాధనం కరిష్యే. కలశం శుద్ధోదకైః ఆపూర్య, గంధపుష్పాక్షతైరభ్యర్చ్య, అభిమంత్రయేత్.

ఆచమనము చేయుపాత్రగాక, వేరొక వెండిపాత్ర గాని, కంచుపాత్రగాని తెచ్చి యందు శుద్ధోదకముల నుంచి గంధపుష్పగోరోచనకర్పూరకేసర్యాది ద్రవ్యములతో సువాసితము లగునట్లొనర్చి యాకలశము నభిమంత్రింపవల యును. అనఁగాఁ గుడిచేతియంగుళ్యములతోఁ గలశోదకము లను తాకుచు నిట్లుఁ బఠింపవలయును.

శ్లో. కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్రస్సమాశ్రితః,
మూలే తత్ర స్థితో బ్రహ్మా మధ్యే మాతృగణాశ్రితాః,
కుక్షౌ తు సాగరాస్సర్వే సప్తద్వీపా వసుంధరా,
ఋగ్వేదోఽథ యజుర్వేదః సామవేదో హ్యథర్వణః,
అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః,
గంగే చ యమునే కృష్ణే గోదావరి సరస్వతి,
నర్మదే సింధో కావేరి జలేఽస్మిన్ సన్నిధిం కురు.

ఆయాంతుశ్రీమంగళగౌరీపూజార్థం మమ దురితక్షయకారకాః, కలశోదకేన పూజాద్రవ్యాణి దేవీ మాత్మానం చ సంప్రోక్ష్య.

అని కలశోదకములతోఁ బూజాద్రవ్యములపై నీళ్లు చల్లి, తన శిరస్సుపై మార్జనముచేసికొని స్వర్ణముతోఁగాని పసుపుతోఁగాని చేసి సిద్ధపరుపఁబడిన గౌరీమూర్తిపైఁ జల్ల వలయును.

ఆం హ్రీం క్రోం యం రం లం వం శం షం సం హాం క్షం హాం సః, శ్రీ మంగళగౌరీదేవతా స్థిరా భవతు, సుప్రసన్నా భవతు, వరదా భవతు

అని గౌరీదేవతా ప్రతిష్ఠాపనము చేయవలయును.

దీపమును ముట్టించి, యిట్లు నమస్కరింపవలయును.

శ్లో. దీపస్త్వం బ్రహ్మరూపోఽసి జ్యోతిషాం ప్రభురవ్యయః,
సౌభాగ్యం దేహి పుత్రాంశ్చ సర్వాన్ కామాంశ్చ దేహి మే.

దీపదేవతాభ్యో నమః, అని దీపమును పుష్పాదులతో నర్చింపవలయును.

చేతులు జోడించి యంజలియందుఁ బుష్పముల నుంచు కొని శ్రీమంగళగౌరీధ్యానము నిట్లు చేయవలయును.

ధ్యానమ్.

శ్లో. సకుంకుమవిలేపనామళికచుంబికస్తూరికాం
సమందహసితేక్షణాం సశరచాపపాశాంకుశాం,
అశేషజనమోహినీం అరుణమాల్యభూషాంబరాం
జపాకుసుమభాసురాం జపవిధౌ స్మరేదంబికామ్.

శ్లో. దేవీం షోడశవర్షీయాం శశ్వత్ సుస్థిరయౌవనాం
బింబోష్ఠీం సుదతీం శుద్ధాం శరత్పద్మనిభాననాం,
శ్వేతచంపకవర్ణాభాం సునీలోత్పలలోచనాం

జగద్ధాత్రీం చ దాత్రీం చ సర్వేభ్యః సర్వసంపదాం,
సంసారసాగరే ఘోరే జ్యోతీరూపాం సదా భజే.

అని శ్రీమంగళగౌరీదేవతను ధ్యానించి పుష్పాంజలి నీయవలయును. అనంతర మిట్లు పూజింపవలయును.

శ్లో. కల్లోలోల్లసితామృతాబ్ధిలహరీమధ్యే విరాజన్మణి
ద్వీపే కల్పకవాటికాపరివృతే కాదంబవాట్యుజ్జ్వలే,
రత్నస్తంభసహస్రనిర్మితసభామధ్యేవిమానోత్తమే
చింతారత్నవినిర్మితం జనని తే సింహాసనం భావయే.

హ్రీం శ్రీమంగళగౌరీదేవతాయై నమః నవరత్నఖచిత సింహాసనం సమర్పయామి.

అని శ్రీగౌరికి సింహాసనమును భావించి పుష్పము లుంచవలయును.

శ్లో. ఏణాంకానలభానుమండలలసచ్ఛ్రీచక్రమధ్యే స్థితాం
బాలార్కద్యుతిభాసురాం కరతలైః పాశాంకుశౌ బిభ్రతీం,
చాపం బాణమపి ప్రసన్నవదనాం కౌసుంభవస్త్రాన్వితాం
తాంత్వాంచంద్రకళావతంసమకుటాంచారుస్మితాంభావయే.

హ్రీం శ్రీమంగళగౌరీదేవతాయై నమః ఆవాహనం సమర్పయామి.

అని దేవిని చిరునవ్వుతోనున్నట్లు భావింపవలయును.

శ్లో. ఈశానాదిపదం శివైకఫలదం రత్నాసనం తే శుభం
పాద్యం కుంకుమచందనాదిభరితంచార్ఘ్యం సరత్నాక్షతైః,
శుద్ధైరాచమనీయకం తవ జలైర్భక్త్యా మయా కల్పితం
కారుణ్యామృతవారిధే తదఖిలం సంతుష్టయే కల్పతామ్.

హ్రీం శ్రీమంగళగౌరీదేవతాయై నమః పాదయోః పాద్యం సమర్పయామి.

అని కలశోదకములతో గౌరిపాదములను గడిగినట్లు భావించి పుష్పముతోఁ జల్లవలయును.

హ్రీం శ్రీమంగళగౌరీదేవతాయై నమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి.

అని కలశోదకములతో గౌరీహస్తములను గడిగినట్లు భావించి పుష్పముతోఁ జల్లవలయును.

హ్రీం శ్రీమంగళగౌరీదేవతాయై నమః ముఖే ఆచమనీయం సమర్పయామి.

శ్రీగౌరి ఆచమనము చేయుచున్నట్లు భావించి కలశోదకమును బుష్పముతో నీయవలయును.

శ్లో. లక్ష్యే యోగిజనస్య రక్షితజగజ్జాలే విశాలేక్షణే
ప్రాలేయాంబుపటీరకుంకుమలసత్కర్పూరమిశ్రోదకైః,
గోక్షీరైరపి నారికేళసలిలైః శుద్ధోదకైర్మంత్రితైః
స్నానం దేవి ధియా మయైతదఖిలం సంతుష్టయే కల్పతామ్.

హ్రీం శ్రీమంగళగౌరీదేవతాం పంచామృతైః పుష్పోదకైః, సుగంధోదకైః, శుద్ధోదకైశ్చ స్నాపయామి.

అని యాయా ద్రవ్యములతో దేవిని స్నానము చేయించవలెను. పరిశుభ్రమగు వస్త్రముతో గౌరిదేవిని తుడిచి పీఠమందు తిరిగి యుంచవలయును.

శ్లో. హ్రీంకారాంకితమంత్రలక్షితతనో హేమాచలాత్సంచితైః
రత్నైరుజ్జ్వలముత్తరీయసహితం కౌసుంభవర్ణాంశుకం,

శ్లో. కల్హారోత్పలమల్లికామరువకైః సౌవర్ణపంకేరుహైః
జాజీచంపకమాలతీవకుళకైః మందారకుందాదిభిః,
కేతక్యాకరవీరకైః బహువిధైః క్లప్తాస్స్రజో మాలికాః
సంకల్పేన సమర్పయామి వరదే సంతుష్టయే కల్పతాం.

హ్రీం శ్రీమంగళగౌరీదేవతాయై నమః పుష్పమాలికాః సమర్పయామి. నానావిధపరిమళపత్రైః పుష్పైశ్చ పూజయామి.

అని పుష్పమాలల సమర్పించి కుసుమములతో నీక్రింద వ్రాయఁబడిన నామములను బఠింపుచుఁ బూజింపవలయును.

అథ అంగపూజా:—ఉమాయై నమః పాదౌ పూజయామి, గౌర్యై నమః జంఘే పూజయామి, పార్వత్యై నమః జానునీ పూజయామి, జగన్మాత్రే నమః ఊరూ పూజయామి, జగత్ప్రతిష్ఠాయై నమః కటింపూజయామి, మూలప్రకృత్యైనమః నాభిం పూజయామి, అంబికాయై నమః ఉదరం పూజయామి, అన్నపూర్ణాయై నమః స్తనౌ పూజయామి, శివసుందర్యైనమః వక్షః పూజయామి, మహాబలాయై నమః బాహూన్ పూజయామి, వరప్రదాయై నమః హస్తాన్ పూజయామి, కంబుకంఠ్యై నమః కంఠం పూజయామి, బ్రహ్మవిద్యాయై నమః జిహ్వాం పూజయామి, శాంకర్యై నమః ముఖం పూజయామి, శివాయై నమః నేత్రే పూజయామి, రుద్రాణ్యై నమః కర్ణౌ పూజయామి, సర్వమంగళాయై నమః లలాటం పూజయామి, సర్వేశ్వర్యై నమః శిరః పూజయామి, మంగళగౌర్యై నమః సర్వాణ్యంగాని పూజయామి.

శ్రీమాత్రే నమః, శ్రీమహారాజ్ఞ్యై నమః, శ్రీమత్సింహా
సనేశ్వర్యై నమః, చిదగ్నికుండసంభూతాయై నమః, దేవ
కార్యసముద్యతాయై నమః, ఉద్యద్భానుసహస్రాభాయై
నమః, చతుర్బాహుసమన్వితాయై నమః, రాగస్వరూపపాశా
ఢ్యాయై నమః, క్రోధాకారాంకుశోజ్జ్వలాయై నమః, మనో
రూపేక్షుకోదండాయై నమః, పంచతన్మాత్రసాయకాయై నమః,
నిజారుణప్రభాపూరమజ్జద్బ్రహ్మాండమండలాయై నమః, చంప
కాశోకపున్నాగసౌగంధికలసత్కచాయై నమః, కురువిందమణి
శ్రేణీకనత్కోటీరమండితాయై నమః, అష్టమీచంద్రవిభ్రా
జదళికస్థలశోభితాయై నమః, ముఖచంద్రకళంకాభమృగనాభి
విశేషకాయై నమః, వదనస్మరమాంగల్యగృహతోరణఝిల్లి
కాయై నమః, వక్త్రలక్ష్మీపరీవాహచలన్మీనాభలోచనాయై నమః,
నవచంపకపుష్పాభనాసాదండవిరాజితాయై నమః, తారాకాంతి
తిరస్కారినాసాభరణభాసురాయై నమః, కదంబమంజరీక్లృప్తకర్ణ
పూరమనోహరాయై నమః, తాటంకయుగళీభూతతపనోడుప
మండలాయై నమః, పద్మరాగశిలాదర్శపరిభావికపోలభువే
నమః, నవవిద్రుమబింబశ్రీన్యక్కారిరదనచ్ఛదాయై నమః, శుద్ధ
విద్యాంకురాకారద్విజపంక్తిద్వయోజ్జ్వలాయై నమః, కర్పూర
వీటికామోదసమాకర్షద్దిగంతరాయై నమః, నిజసల్లాపమాధు
ర్యవినిర్భర్త్సితకచ్ఛప్యై నమః, మందస్మితప్రభాపూరమజ్జ
త్కామేశమానసాయై నమః, అనాకలితసాదృశ్యచిబుకశ్రీవిరా
జితాయై నమః, కామేశబద్ధమాంగల్యసూత్రశోభితకంధరాయై
నమః, కనకాంగదకేయూరకమనీయభుజాన్వితాయై నమః,
రత్నగ్రైవేయచింతాకల్లోలముక్తాఫలాన్వితాయై నమః, కామే

శ్వరప్రేమరత్నపణ ప్రతిపణ స్తన్యై నమః, నాభ్యాలవాల రోమాళిలతాఫలకుచద్వయ్యై నమః, లక్ష్యరోమలతాధారతా సమున్నేయమధ్యమాయై నమః, స్తనభారదళన్మధ్యపట్టబద్ధవళి త్రయ్యై నమః, అరుణారుణకౌసుంభవస్త్రభాస్వత్కటీతట్యై నమః, రత్నకింకిణికారమ్యరశనాదామభూషితాయై నమః, కామేశజ్ఞాతసౌభాగ్యమార్దవోరుద్వయాన్వితాయై నమః, మాణిక్యమకుటాకారజానుద్వయవిరాజితాయై నమః, ఇంద్రగోపపరిక్షిప్తస్మరతూణాభజంఘికాయై నమః, గూఢగుల్ఫాయై నమః, కూర్మపృష్ఠజయిష్ణుప్రపదాన్వితాయై నమః, నఖదీధితి సంఛన్ననమజ్జనతమోగుణాయై నమః, పదద్వయ ప్రభాజాల పరాకృత సరోరుహాయై నమః, సింజానమణిమంజీరమండిత శ్రీ పదాంబుజాయై నమః, మరాళీమందగమనాయై నమః, మహాలావణ్యశేవధయే నమః, సర్వారుణాయై నమః, అనవద్యాంగ్యై నమః, సర్వాభరణభూషితాయై నమః, శివకామేశ్వరాంకస్థాయై నమః, శివాయై నమః, స్వాధీనవల్లభాయై నమః, సుమేరుశృంగ మధ్యస్థాయై నమః, శ్రీమన్నగరనాయికాయై నమః, చింతామణి గృహాంతస్థాయై నమః, పంచబ్రహ్మాసనస్థితాయై నమః, మహాపద్మాటవీసంస్థాయై నమః, కందబవనవాసిన్యై నమః, సుధాసాగర మధ్యస్థాయై నమః, కామాక్ష్యై నమః, కామదాయిన్యై నమః, దేవర్షిగణసంఘాతస్తూయమానాత్మవైభవాయై నమః, శ్రీమన్మంగళగౌరీదేవతాయై నమో నమః.

శ్లో. హంతారం మదనస్య నందయసి యైరంగైరనంగోజ్జ్వలై
ర్యైర్భృంగావళినీలకుంతలభరైర్బధ్నాసి తస్యాశయం,

తానిమాని తవాంబ కోమలతరాణ్యామోదలీలాగృహా
ణ్యామోదాయదశాంగగుగ్గులుఘృతైర్ధూపైరహంధూపయే.
హ్రీం శ్రీమంగళగౌరీదేవతాయైనమః ధూపమాఘ్రాపయామి.

అని ధూపమును వేయవలయును.

శ్లో. లక్ష్మీముజ్జ్వలయామి రత్ననివహైర్భాస్వత్తరే మందిరే
మాలాంతస్త్వవిడంబితైర్మణిమయస్తంభేషు సంభావితైః,
చిత్రైర్హాటకపుత్రికాకరధృతైర్గవ్యైర్ఘృతైర్వర్ధితై
ర్దివ్యైర్దీపగణైర్ధియా గిరిసుతే త్వత్ప్రీతయే కల్పితామ్.
హ్రీం శ్రీమంగళగౌరీదేవతాయై నమః దీపం దర్శయామి.

అని దీపమును వెలిఁగించి చూపింపవలయును.

శ్లో. హ్రీంకారేశ్వరి తప్తహాటకకృతైః స్థాలీసహస్రైర్భృతం
దివ్యాన్నం ఘృతసూపశాకభరితం చిత్రాన్నభేదం తథా,
దుగ్ధాన్నం మధుశర్కరాదధియుతం మాణిక్యపాత్రే స్థితం
మాషాపూపసహస్రమంబ సఫలం నైవేద్యమావేదయే.
హ్రీం శ్రీమంగళగౌరీదేవతాయై నమః మహానైవేద్యం సమర్పయామి.

అని తనకుఁ గుడివైపున నీళ్లుచల్లి చతురశ్రమండలమునుజేసి యందు నైవేద్యమునకు వండినపదార్థము లుంచిన వెండిపళ్లెమును, నేతిగిన్నెను, పెరుగుగిన్నెను, సెనగలు, పండ్లు మొదలగునవి యుంచినపాత్ర నుంచి, వానిపై కలశోదకములను జల్లి యా యుదకములతోడనే పాత్రలకుఁ జుట్టును జల్లి 'అమృతమస్తు' అని, పుష్పముతోఁ గలశోదకమును పదార్థములయం దుంచి 'అమృతోపస్తరణమసి,' అని, పుష్పముతోఁ గలశోదకమును గౌరి కివ్వవలయును. అనంతరము 'ప్రాణాయ

స్వాహా, అపానాయ స్వాహా, వ్యానాయస్వాహా, ఉదానాయ స్వాహా, సమానాయ స్వాహా' అని ఎడమచేయి యానించిన కుడచేతిలో పుష్పముంచుకొని శ్రీ గౌరిదేవతకు నైవేద్య సమర్పణము చేయవలయును.

మధ్యే మధ్యే ఉదకపానీయం సమర్పయామి, అమృతాపిధానమసి ఉత్తరాపోశనం సమర్పయామి, హస్తౌ ప్రక్షాళయామి, పాదౌ ప్రక్షాళయామి, శుద్ధాచమనీయం సమర్పయామి.

అని అయిదుపర్యాయములు పుష్పముతో నుదకము నుంచవలయును.

శ్లో. సచ్ఛాయైర్వరకేతకీదళరుచా తాంబూలవల్లీదళైః
పూగైర్భూరిగుణైస్సుగంధిమధురైః కర్పూరఖండోజ్జ్వలైః
ముక్తాచూర్ణవిరాజితైర్బహువిధైర్వక్త్రాంబుజామోదకైః
పూర్ణా రత్నకళాచికా తవ ముదే న్యస్తా పురస్తాదుమే.

హ్రీం శ్రీమంగళగౌరిదేవతాయై నమః. ముఖమండనార్థం తాంబూలం సమర్పయామి.

అని సమస్తసుగంధద్రవ్యములు వేసి సిద్ధపరిచిన విడెము లుంచిన పళ్లెమును దేవియెదుట నుంచవలయును.

శ్లో. కన్యాభిః కమనీయకాంతిభిరలంకారామలారార్తికా
పాత్రేమౌక్తికచిత్రపఙ్క్తివిలసత్కర్పూరదీపాలిభిః,
తత్తత్తాళమృదంగగీతసహితం నృత్యత్పదాంభోరుహాం
మంత్రారాధనపూర్వకంసువిహితం నీరాజనం గృహ్యతాం.

హ్రీం శ్రీమంగళగౌరీదేవతాయైనమః ఆనందనీరాజనం సమర్పయామి. అని కర్పూరహారతి నిచ్చుచు, పాటలఁ బాడ వలయును.

శ్లో. వరాంకుశౌ పాశమభీతిముద్రాం
కరై ర్వహన్తీం కమలాసనస్థాం,
బాలార్కకోటిప్రతి(మాం)భాం త్రినేత్రాం
భజేఽహమంబాం జగదీశ్వరీం తామ్.

శ్లో. సర్వమంగళమాంగల్యే శివే సర్వార్థసాధికే,
శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోఽస్తు తే.

హ్రీం శ్రీమంగళగౌరీదేవతాయై నమః సువర్ణదివ్య మంత్రపుష్పం సమర్పయామి. అని పుష్పాంజలి నీయవలయును.

శ్లో. లక్ష్మీర్మౌక్తికలక్షకల్పితసితచ్ఛత్రం తు ధత్తే రసా
దింద్రాణీ చ రతిశ్చ చామరవరౌ ధత్తే స్వయం భారతీ,
వీణా మేణవిలోచనాస్సుమనసో నృత్యంతి సంరాగవ
ద్భావై రాంగికసాత్త్వికైఃస్ఫుటతరంమాత స్తదాకర్ణ్యతామ్.

హ్రీం శ్రీమంగళగౌరీదేవతాయై నమః ఛత్రం సమర్ప యామి. అని పుష్పము లుంచవలయును.

చామరైర్వీజయామి. అని చామరములతో వీవ వలయును.

గీతం శ్రావయామి. అని మాధుర్యమగు గానము చేయవలయును.

నానావిధరాజోపచారభక్త్యుపచారాన్ సమర్పయామి. అని పుష్పము లుంచవలయును.

శ్లో. హ్రీంకారత్రయసంపుటేనమనునోపాస్యే త్రయీమౌళిభిః
వాక్యైర్లక్ష్యతనో తవ స్తుతివిధౌ కో వా క్షమేతాంబికే,
సల్లాపాః స్తుతయః ప్రదక్షిణశతం సంచార ఏవాస్తు మే
సంవేశో నమసస్సహస్రమఖిలం సంతుష్టయే కల్పతామ్.

హ్రీం శ్రీమంగళగౌరీదేవతాయై నమః నమస్కారాన్ సమర్పయామి. అని నమస్కరింపవలయును.

స్త వ ము.

ఈ స్తవమును నిర్మలమనస్కులై శ్రీమంగళగౌరిని స్మరించుచుఁ బఠింపవలయును.

శ్లో. శ్రీమంత్రాక్షరమాలయాగిరిసుతాం యఃపూజయేచ్చేతసా
సంధ్యాసు ప్రతివాసరం సునియతస్తస్యామలం స్యాన్మనః,
చిత్తాంభోరుహమంటపే గిరిసుతా నృత్తం విధత్తే సదా
వాణీ వక్త్రసరోరుహే జలధిజా గేహే జగన్మంగళా.

శ్లో. రక్ష రక్ష జగన్మాతర్దేవి మంగళచండికే,
హారికే విపదాం రాశేర్హర్షమంగళకారికే.
హర్షమంగళదక్షే చ హర్షమంగళదాయికే,
శుభే మంగళదక్షే చ శుభే మంగళచండికే.
మంగళే మంగళార్హే చ సర్వమంగళమంగళే,
సతాం మంగళదే దేవి సర్వేషాం మంగళాలయే.
పూజ్యే మంగళవారే చ మంగళాభీష్టదేవతే,
పూజ్యే మంగళభూపస్య మనువంశస్య సంతతమ్.
మంగళాధిష్ఠాతృదేవి మంగళానాం చ మంగళే,
సంసారమంగళాధారే మోక్షమంగళదాయిని.

సారే చ మంగళాధారే పారే చ స్సర్వకర్మణాం,
ప్రతిమంగళవారే చ పూజ్యే మంగసుఖప్రదే.
పుత్రాన్ దేహి ధనం దేహి సౌభాగ్యం సర్వమంగళే,
సౌమంగల్యం సుఖం జ్ఞానం దేహి మే శివసుందరి.

అని స్తుతించి శ్రీమంగళగౌరికి ఫలముల నీయవలయును.

శ్లో. మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం మహేశ్వరి,
తత్సర్వం క్షమ్యతాం దేవి కాత్యాయని నమోస్తు తే.

సర్వం శ్రీమంగళగౌరిదేవతార్పణమస్తు అనయా మయా కృతయా పూజయా శ్రీమంగళగౌరిదేవతా సుప్రీతా సుప్రసన్నా వరదా భవతు. అని జలాక్షతలను వదలవలయును.

అనంతరము సెనగలు, బెల్లము, క్రొత్తరవిక, ఫలములు, పుష్పములు, దక్షిణలు మొదలగు ద్రవ్యములతో నింపిన వెదురుపాత్ర నొకదానిని బ్రాహ్మణునకు వాయన మీయవలయును. శ్రీమంగళగౌరిదేవతకు నివేదించిన సెనగలు మొదలగు మంగళద్రవ్యములను,

"కాత్యాయనీ శివా గౌరీ సావిత్రీ సర్వమంగళా,
సువాసినీభ్యో దాస్యామి వాయనాని ప్రసీదతు"

అని పఠించుచు సువాసినీస్త్రీలకును, తనతల్లికిని వాయనముల నీయవలయును.

అనంతరము పదునారువత్తులువేసిన యావునేతిదీపములను వెలిగించి, కథాశ్రవణమును జేయుచు, కాటుక సంపాదింపవలయును. దేవీప్రసాదమగు పుష్పమును శిరస్సున, కుంకుమను నుదుటను, కాటుక కండ్లను ధరించి సువాసినీలకు మృష్టాన్న మిచ్చి తృప్తిపరుపవలయును.

పూజావిధానము సంపూర్ణము.

శ్రీమంగళగౌరీవ్రతకథ.

పాండవాగ్రేసరుండగు ధర్మజుండు శ్రీకృష్ణపరమాత్మ వలన ననేకపుణ్యగాథలను విని సంతుష్టాంతరంగుఁడై వైధవ్య నిరాకరణమగు వ్రతము నొకదాని నుపదేశింపుమని వేఁడెను. అంత శ్రీకృష్ణుఁ డిట్లని చెప్పఁదొడఁగెను. ఓధర్మరాజా! సర్వ లోకపాలనియగుఁబరాశక్తి యనుగ్రహమునగాని వైధవ్యము తొలంగదు. ఆమె మంగళగౌరి యనునామమున వెలయుచు ముత్తైదువలచేఁ బూజింపఁబడుచున్నది. ఆమెను బ్రతిమంగళ వారమునఁ బూజింపవలయును. విశేషించి శ్రావణమాసమున మంగళవారములయందుఁ దప్పక పూజింపవలయును. ఆమె హారిద్రా, కుంకుమ, పుష్ప, సుగంధాది మంగళద్రవ్యముల యందును, గోఘృతముతో వెలిఁగింపఁబడిన దీపమున జ్యోతీ రూపమున నెల్లపుడు ప్రకాశించుచుండును. కాన నామెను జ్యోతీరూపమున ధ్యానించి పూజింతురు. త్రిపురాసురసంహార సమయమున నామె నీశ్వరుఁడు పూజించి జయమొందెను. అంగారకుఁ డీదేవతను బూజించుటచేఁ దారామండలమున నొక గ్రహరాజమై విరాజిల్లుచు, మంగళవారమున కధిపతియై యున్నాఁడు. మనువంశమున మంగుఁడను ప్రభు వీజననిం బూజించి పుత్రపౌత్ర సంపత్సమృద్ధి కలిగి తడవు కాలము సుఖ మనుభవించెను. ఈమాత యొక్క మహిమాతిశయములఁ దెలుపగల పురాతనేతిహాసము పెద్దలవలన వినిన దొకటి కలదు. దాని నేవిన్న విధమున నీకు విపులముగఁ దెలిపెదను. వినుము.

పూర్వము కుండిన నగరమున బహుధనవంతుఁడును, దేవబ్రాహ్మణభక్తివిశ్వాసయుతుండును నగు ధర్మపాలుఁడను

వర్తకుఁడు నివసించియుండెను. అతఁడు పత్నీయుక్తుఁడై, యెల్లపుడు ధర్మాచరణతత్పరుఁడై యుండెడివాఁడు. కాని సంతానహీనతచే మిగుల వగపొందుచుండెను. ఆనగరమునకుఁ బ్రతిమధ్యాహ్నసమయమున, భస్మశోభితదేహుఁడును, రుద్రాక్షమాలావిరాజితకంఠుండును, జటామండలధారియునగు భిక్షువేతెంచి, యన్నమును యాచించి కొంపోవుచుండెడివాఁడు కాని యాతఁడీధర్మపాలుని యన్నమును స్వీకరించక నిరాకరించువాఁడు. ఇట్లు గొన్నిదినములుగడవ నావర్తకుని భార్య దుఃఖించుచు తనభర్తకు నీవృత్తాంతమును దెలిపెను. అంత నావర్తకుఁడు భార్యతో నిట్లనియెను. "ఇకముందు భిక్షువరుదెంచునపుడు వస్త్రాంచలమున గుప్తపరచి సువర్ణములనిమ్ము" వల్లెయని యామె యా భిక్షువునకు భర్తచెప్పిన విధమునఁ జేసెను భిక్షు వదిచూచి, 'నీకు సంతానహీనమగుఁగాక' యని శపించెను. అంత నామె దుఃఖించి శాపమునుండి తరించునుపాయము ననుగ్రహింపుఁడని వినయమున వేడికొనన నంత నాభిక్షువు దయార్ద్రహృదయుఁడై "ఓకుమారీ! ఇపుడు నేఁ జెప్పిన దంతయు నీభర్తకు వినిపించి యట్లుఁ జేయింపుము. సర్వము శుభ మగును. నీభర్త నీలవస్త్రధారియై యొక్కనీలాశ్వము నెక్కి యరణ్యమార్గమునఁ బోవలయును. అట్లు బోవ నానావిధ పశుపక్షి మృగాదులతో రమ్యమగు నాయరణ్యమం దెచట నీ నీలాశ్వ మలసటనొంది భువిఁబడునో, యచట దిగి త్రవ్వవలయును. అందు నానారత్నమాణిక్యఖచితస్వర్ణ దేవాలయ మొకటి గానుపించును. అందు భక్తవత్సల యగుభవానీ వసించుచుండును. ఆమెను పూజించిన మిమ్ముల నుద్ధరింపఁ గలదు." అని యానతిచ్చెను. సంతోషప్రదములగు నాభిక్షు

వాక్యములను విని యామె భిక్షుపాదారవిందములకు పునః పునః ప్రణామముల నాచరించెను. ఇంతలో భిక్షు వంతర్ధాన మొందెను. అనంతర మీవృత్తాంత మంతయుఁ దన భర్తకు వినుపింప నాతఁ డంగీకరించి నీలవస్త్రధారియై నీలాశ్వము నొక దానినెక్కి యరణ్యమార్గమునఁ బోవంబోవ నానావిధపశుపక్షి మృగాదులతో రమ్యమును భయంకరమును నగునా యరణ్య మధ్యమున రక్తనీలోత్పలములతోడను, చక్రవాక ద్వంద్వ ములతోడను విరాజిల్లెడు సరస్సు నొకదానిఁ గాంచి యందు స్నానతర్పణాదుల నొనర్చి మరల యశ్వము నెక్కి యాయర ణ్యముఁ బ్రవేశింప నందు నీలాశ్వ మలసటజెంది క్రింద బడెను. అంత గుఱ్ఱమును దిగి, యచ్చోట త్రవ్వ నారంభింపఁ గొలఁదికాలముననే నానారత్నవిరాజిత మగు నొక దేవా లయమును నందు భవానీదేవిని జూచి విస్మయమునొంది యుప దేశ వాక్యముల స్మరించి విధ్యుక్తవిధానమున నానావిధోప చారములఁ బుష్పధూపదీపనైవేద్యాదులతోఁ బూజించి దేవీ మంత్రమును జపించుచు సగుణధ్యానతత్పరుఁడై యున్న ధర్మ పాలుని జూచి భవాని సంతసించి "నీభక్తికి మెచ్చితి. వరమడు గుము. నీకు బహుళ మగుధన మిచ్చెదను గైకొను" మని యెను. అంత ధర్మపాలుఁడు "అమ్మా! నీయనుగ్రహమున బహుళమగు ధనము కలదు. పితృతారకమగు పుత్రసంతా నము ననుగ్రహింపుము. సంతానహీనుఁడ నగుటచే నాయింట నే భిక్షువు నన్నము నంగీకరింపఁడు. ఇది కడు కష్టముగ నున్నది." అని విన్నవించెను. అంత నాదేవి, "ధర్మపాలా, నీకు సుఖప్రద మగు సంతానప్రాప్తిలేదు. అయినను కోరికొనుము. వైధవ్యము గల కన్య కావలయునా? దీర్ఘాయుష్మంతుఁడు, నంధుఁడు,

వ్యర్థుఁడు నగుపుత్రుఁడు కావలయునా? అల్పాయుష్మంతుఁడును, సుగుణాన్వితుండును నగుపుత్రుఁడు కావలయునా?" అని ప్రశ్నించెను. "తల్లీ! అల్పాయుష్మంతుఁడును సుగుణాన్వితుఁడును నగుకొమరు నిమ్ము. నేను కృతకృత్యుఁడనై నా పితరుల నుద్ధరింతును." అని ధర్మపాలుఁ డడిగెను. అంత నాదేవి "ఓయీ! నాపార్శ్వమునం దొక గణపతి కలఁడు. అతని నాభియం దడుగిడి యాసమీపమున నున్న మామిడివృక్షము నుండి యొకఫలము కోసుకొని నీభార్య కిమ్ము. ఆమె దాని భుజింపఁ దప్పక పుత్రుని గనును. సంశయ మక్కరలేదు." అని సెలవిచ్చెను. ధర్మపాలుఁ డట్లే గణపతి నాభియందుఁగాలు పెట్టి చెట్టునుండి మామిడిపండ్లనుకోసి తనయొడి నింపుకొనిదిగెను. కాని దిగి చూచుకొన నొక్కఫలముమాత్రమే యందుండఁ గని యాశ్చర్య మొందెను. గణపతి ధర్మపాలుని యకృత్యము నకుఁ గినిసి "నీకుఁ బుట్టెడు కొమరుఁడు పదునారవయేట సర్పదష్టుఁడై మృతినొందు" నని శపించెను. ఫలమును గ్రహించి ధర్మపాలుఁ డింటికిఁజేరి తనపత్ని కాఫలము నిచ్చి జరిగిన యుదంతము నంతయు వినిపించెను. ఆమెయు ఫలమును భుజించి భర్తతో సుఖముగనుండి భవానీ యనుగ్రహమున గర్భమును దాల్చి నవమాసానంతరము శుభముహూర్తమున నొకకుమారుని గనెను. పుత్రజననము కాగానే ధర్మపాలుఁడు జాతకర్మయు నాటి పండ్రెండవదినమున శివుఁడనునామకరణమును, నారవమాసమున నన్నప్రాశమును, మూడవయేట చూడాకర్మమును, నెనిమిదవయేట యుపనయనమును జేసెను. ఆకొమరుఁడు క్రమమున విద్యాబుద్ధుల నార్జించుచు మాతాపితరుల కానందదాయకుఁడై యుండెను. శివునకుఁ బదియవ వత్సరము

రాగాఁ బతివ్రత యగు నాతని తల్లి వివాహముఁజేయుట యుక్త మని భర్తతో నివేదించెను. వివాహముతో నాతని యాయుష్య మభివృద్ధి నొందునని యామె కోరెను.

ధర్మపాలుఁ డామెవాక్యములు విని "అయీ! మన కొమరుఁడు కాశికిఁబోయి గంగాస్నాన మాచరించి విశ్వేశ్వరాన్నపూర్ణల దర్శించి రావలయు నని సంకల్పించితిని. పోయి రానిమ్ము. అనంతరము వివాహమునుగూర్చి యోచింతము." అని యనెను.

అట్లు భార్యతోఁ జెప్పి సమ్మతిపరచి శివునకుఁ పదాఱవ యేడు రాగానే పిల్లవానిని, యాతని మేనమామను బహు ధనముతోఁ గాశికిఁ బ్రయాణముచేయించి పంపెను. వారిరువురును త్రోవలోఁ బల్లెలు పట్టణములఁ జూచుచు విరివిగ ధర్మముల నాచరించుచుఁ బ్రతిష్ఠాపుర మనుపట్టణముఁ జేరి యటనొక యారామమున విడిసిరి. అచ్చటి కానగరమందలి కన్యకలనేకులు క్రీడించుటకై వచ్చిరి. అందు సుశీల యనునొకకన్య యొకసఖితోఁ బోరాడ నాసఖి సుశీలను 'రండ, ముండ' యని తిట్టెను. అంత నా సుశీల యిట్లనియెను—"ఓసఖీ! నీవు నన్ను వ్యర్థముగఁ దిటుచున్నావు. నాతల్లి మానవతి మంగళగౌరీ వ్రతము నాచరించుచున్నది. ఆమంగళగౌరీప్రసాదమున మా కుటుంబమునగాని మాబంధువుల కుటుంబములలోగాని యెవ్వరు ముండలు కాఁజాలరు. అయిన నే కన్యను. ఏభయమును లేదు." ఆ సమీపముననున్న శివుని మేనమామ సుశీలావాక్యముల విని విస్మయమంది "ఆహా! ఈసుమంగలియగు కన్య నా మేనల్లునికి భార్యయగునేని తప్పక చిరంజీవియగును. ఈ కార్యము నెట్లయిన ఘటింపవలయు"నని నిశ్చయించుకొనెను. సుశీ

లయుఁ దనసఖులతో నింటికిఁ జనియెను. ఆ వణిజయాత్రికులు సుశీలాగృహమును దెలిసికొని యాగ్రహారామముననే యొక తటాకసమీపమున బసచేయుట కేర్పరచుకొనిరి. ఆ సమీపముననే సుశీలాపితరులచే నర్చింపఁబడు పార్వతీపరమేశ్వరాలయ మొకటి కలదు. సుశీల తండ్రి హరి యనువాఁడు. పరమేశ్వరాజ్ఞల ననుసరించి సర్వవ్యవహారములను నడపువాఁడు. అతఁ డొకనాఁడు తనభార్య యగుమానవతితోఁగూడి. పార్వతీపరమేశ్వరుల దర్శించి తన కుమార్తె యగుసుశీలకుఁ దగిన వరుఁ డెవఁడని వినయముతో నంజలి ఘటియించి యంబికను ప్రార్థించెను. ఇట్టిసమయమున నచటనే సుశీల నెట్లయిన తన మేనల్లునకు వివాహముఁజేయింప సంకల్పించిన మేనమామ యాయాలయమువెనుకనుండి "శివనామకుఁడగు నొక పథికుఁడు నీ కిచటనే దొరకఁగలఁడు. అతఁడే తగినవరుఁ" డని గూఢుఁడై పల్కెను. ఇది యంబికావాక్యమే యని విశ్వసించి హరి శివనామకపథికునకై వెదకుచుండ వణిజయాత్రికు లిద్దఱు వారిని సమీపించిరి. హరి వారి యోగక్షేమముల విచారింప శివనామకపథికుఁ డాతఁ డని దెలిసెను. ఆతఁడే తనకుమార్తె యగు సుశీలకుఁ దగిన వరుఁడని యంబికావాక్యముల స్మరించెను. హరియొక్క వాక్యమును ముఖవైఖరిని గుర్తించుచుండిన వణిజుఁడు సుశీలను దన మేనయల్లున కీఁదగునని నివేదించెను. హరి యందులకు సమ్మతించి వివాహముహూర్తమును నిశ్చయించి సుశీలాశివులకు వివాహలగ్నము గావించెను. సుశీలాశివులకు వివాహమాయెను. సుశీలకు మానవతియు, శివునకు మేనమామయు శ్రీమంగళగౌరీమాహాత్మ్యమును విశదీకరించి, శ్రీదేవీస్మరణమును వారలచేఁ జేయించిరి.

క్షారలవణవర్జ్యముగ భుజించి సుశీలాశివులు దర్భాస్తరణములపై బ్రహ్మచర్యవ్రతులై శయనించిరి. అంత నర్థరాత్రియందు సుశీలకు స్వప్నమందు మంగళగౌరి, తనతల్లి రూపమున కానుపించి "ఓసుశీలా! నీభర్త యల్పాయుష్మంతుఁడు. అతనియాయు వీరాత్రితో తీర నున్నది. ఇంకొకక్షణమున కృష్ణసర్పమొకటి వచ్చి యాతని గఱచును. కావున నీకొక యుపాయమును జెప్పెద వినుము. లెమ్ము. ఒకఘటము తెచ్చి యందు పా లుంచి, యద్దాని నాసర్పమున కెదుట నుంచుము. అయ్యది దానిం బ్రవేశింప నీవు నీవస్త్రమును నాఘటమునకు గట్టిగా కట్టియుంచి, యుదయమున నీతల్లి కాఘటమును వాయనముగ నిమ్ము. నీభర్తకు గండము తప్పుననెను. "సుశీల యాదేవివాక్యములను విని భయమంది, తెలివి దెచ్చుకొని చూడగనే బుసలకొట్టుచు కృష్ణసర్ప మొకటి తనభర్తను సమీపించుటఁ జూచెను. ధైర్య మవలంబించి త్వరితముగ ఘటము నొకదానిం దెచ్చి, యందు పా లుంచి, మంగళగౌరిని స్మరించుచు నాసుశీల యాపామున కెదుట నుంచెను. అంత నాపాముందుఁ బ్రవేశింప వెంటనే సుశీల తనవస్త్రమును చీల్చి, ఘటమునకు గట్టిగాఁ గట్టియుంచెను. అంత కొంతవడికి శివుఁడు మేల్కాంచి, తన కాకలి యగుచున్నందున నేమైన బెట్టుమని సుశీల నడిగెను. ఆమెయు ముదమున నొక బంగరుపళ్లెరమున భక్ష్యముల నుంచి యాతని భుజింపఁజేసెను. అతఁ డాభక్ష్యముల భుజించి, తనయంగుళీయకము నొకదానిని యట పడవైచి పాత్ర నొకచో గుప్తముగఁ దాచెను. అనంతర మిద్దఱు యథాపూర్వముగ సుఖముగ నిదురించిరి. తెల్లవారకముందే శివుడు మేల్కాంచి యెవరికిఁ జెప్పకయే మేనమామం గూడి

వెడలిపోయెను. సుశీలయు లజ్జతోఁగూడినదై శివుఁడు విడచిన యంగుళీయకమును భద్రపఱుచుకొని తల్లిం జేరెను. అంతట నా శివునివేషము ధరించి, సాక్షాచ్ఛివుఁడే హారియింటికి వచ్చి పెండ్లికొమరుఁడై నిలిచెను. ఇతఁడే యతఁడని యంద అనుకొనుచుండిరి. భేద మెవ్వరికిం దోఁపలేదు. సుశీలయు స్నానమాచరించి, స్వప్నమున మంగళగౌరి యానతిచ్చిన విధమునఁదా గుప్తపరచియుంచిన ఘటమును దెచ్చి, తల్లికి వాయనమిచ్చెను. దాని విచ్చిచూడ నం దొకముత్యాలహార ముండెను. తల్లి యా ముత్యాలహారమును సుశీల కిచ్చెను. అనంతరము క్రీడాకాలమున సుశీలను వరునితోఁ గ్రీడింపఁ దల్లి యాజ్ఞాపింపఁ దన పాణిగ్రహణ మొనరించి, తనతో నిదురించిన వరుఁడీతఁడు కాఁడని సుశీల నిరాకరించెను. ఆతఁ డారాత్రి తెల్లవారకముందే తనను విడచిపోయె నని సుశీల వక్కాణించెను. ఎప్పటికైన నాతఁడు కాశికిఁ బోయి మరల రాగలఁడనియు, నాతని దాను గుర్తింపఁగలుగుదు ననియు, నందుల కుపాయముగ నాపేట నొకయన్నసత్రమును వేయించవలయుననియు నందుఁ దాను వచ్చెడు నతిథుల కందఱకుఁ బాదప్రక్షాళన మొనరించుపనియం దుందుననియు సుశీలచెప్పెను. ఇంతలో మాయావరుఁ డంతర్ధాన మొందెను. అందఱు విస్మయ మొంది సుశీలావాక్యముల విశ్వసించిరి. మానవతియు హారియు సుశీల చెప్పిన విధమున నన్నసత్రము వేయించిరి. అందుఁ బ్రత్యహము సుశీల తనభర్తవిడిచిన యంగుళీయకమును ధరించి యతిథులకుఁ బాదప్రక్షాళన మొనరించు చుండెను. మానవతి జలపాత్రను ధరియించి, ప్రక్షాళనోదకము నిచ్చుచుండెను. సుశీలాసోదరులు చందనము నిచ్చుచుండిరి. హారి భోజనానంత

రము తాంబూలాదికము నిచ్చుచుండెను. ఇట్లాకుటుంబీకులందఱు అతిథిసేవాతత్పరులై యుండిరి.

ఆనాఁడు వివాహమందిరమునుండి వెడలిపోయిన శివుఁడును, నాతని మేనమామయు సుఖముగ వారణాసీపురముంజేరి గంగోదకంబుల స్నానమాడి విశ్వేశ్వరాన్నపూర్ణల దర్శించి విధ్యుక్తముగ నారాధించి హరిద్వారముంజేరి భాగీరథిం గ్రుంకులిడి యచ్చటచ్చట గల భిక్షువులకుఁ బీతాంబరాదుల నిచ్చి వారలచే "చిరంజీవ" యని యాశీర్వచనముల నందుకొని దేవతల కందఱకు నమస్కరించుచు స్తుతులచేఁ గీర్తించుచు సంతసమున స్వగృహోన్ముఖులైరి. మార్గమధ్యమున నొక రాత్రి శివునకొకస్వప్నమాయెను. స్వప్నమందుఁ దనకుఁ బ్రాణాపాయసమయ మాసన్నమైనట్లును, నాసమయమున యమదూతలును, మంగళగౌరియు సమావేశులై యుద్ధమొనరించినట్లును, తుదకు మంగళగౌరి జయమొంది తన ప్రాణముల నిల్పినట్లును గన్పడినదని వృత్తాంతమును దన మేనమామకుఁ జెప్ప నాతఁడు శ్రీమంగళగౌరిస్మరణమును మరువకుండు మని హెచ్చరించెను. మార్గమధ్యమున ప్రతిష్ఠాపురముంజేరి పూర్వము విడిసినతటాకప్రాంతముననే వంట జేసికొన నుద్యుక్తులైరి. హరి సేవకులు వారిం జూచి తమప్రభువు పెట్టుచున్న యన్నసత్రమునకుఁ బొండని ప్రార్థించిరి. 'మేము యాత్రికులము, పొరుగిండ్లకుఁబోనొల్ల' మని వారు నిరాకరించిరి. సేవకులవల్ల వీరి వృత్తాంతమును, గురుతులను విని హరి నూత్న వస్త్రాదులను హస్త్యశ్వములను సగౌరవముగఁ బంప వార లంగీకరించి, హరిగృహముంజేరిరి. శివునిపాదప్రక్షాళన మొనరించుచు, నితఁడే నావరుఁడని సుశీల లజ్జతోఁ దనతల్లికిం జెప్పెను. సుశీల శివునియానవా

లుంగరముం జూపి, మానవతీహరులను మెప్పించెను. శివుఁడు హరిగృహముం జేరి తా దాచియుంచిన ఫలాహార పాత్రమును దెచ్చి యంతయెదుట నుంచెను. హరి సంతసించి యథావిధిగ బూజించి వివాహపరిసమాప్తి గావింపించి స్వర్ణవస్త్రాదుల నిచ్చి గౌరవించెను శ్రావణమాసము రాగానే సుశీల మంగళవారములయందు శాస్త్రోక్తవిధానమున మంగళగౌరీవ్రతము నాచరించెను. అనంతరము మానవతీహరుల సెలవుగైకొని శివుఁడు సుశీలను వెంటనిడుకొని తనమేనమామతో స్వనివాసమగుకుండిన నగరముం జేరెను. సుశీల వినయమ్మున నత్తమామలకు నమస్కరించెను "అమ్మా! అల్పాయుష్మంతుఁ డగు నాకొమరున కెట్లాయుష్యాభివృద్ధి యాయె" నని ధర్మపాలునిపత్ని కోడలిని బ్రశ్నించెను. "నాతల్లి మానవతిని, దండ్రి హరిని, నత్తమామలగుమిమ్ములను, మీ కొమరుఁడగు శివుని, మమ్ములరక్షించు మంగళగౌరిని దప్ప యన్య మెరుగను" అని సుశీల ప్రత్యుత్తరమిచ్చెను. శ్రీమంగళగౌరీమాహాత్మ్యము నందఱు కీర్తించిరి సుశీలాశివులు పుత్రపౌత్ర సంపత్సమృద్ధిమంతులై చిరకాలము సమస్తభోగముల ననుభవించి తుదకు శ్రీపురముం జేరి సుఖించిరి. కావున నోధర్మరాజా! శ్రీమంగళగౌరీప్రసాదమున వైధవ్యనిరాకరణ మతిసులభము. నూత్నవివాహితలు మంగళగౌరీవ్రతము నాచరించి యావజ్జీవసౌమంగల్యము నంది సుఖింతురు.

శ్లో. స్వస్తి ప్రజాభ్యః పరిపాలయంతాం
న్యాయ్యేన మార్గేణ మహీం మహీశాః,
గోబ్రాహ్మణేభ్యశ్శుభమస్తు నిత్యం
లోకాస్సమస్తాః సుఖినో భవన్తు

మంగళగౌరీవ్రతకథ సంపూర్ణము.

వ్రతోద్యాపనము.

ఈవ్రతము వివాహమైన వత్సరమునుండియు ప్రారంభించి యయిదువత్సరములు చేయవలయును. అయిదవవత్సరమున శ్రావణమంగళవారమునందుఁ, బగలు యథావిధిగ మంగళగౌరీపూజన మాచరించి దంపతు లుపవసించి రాత్రి మంటపాదికమును నిర్మించి యందుఁ బదునాలుకలశములను స్థాపింపవలయును. ఆకలశములయం దుమామహేశ్వరులను బ్రహ్మను గణపతిని స్కందుని శచీపురందరులను సప్తమాతృకలను లక్ష్మీనారాయణులను సావిత్రిని సమస్తదేవతలను నవగ్రహములను బూజింపవలయును. అశక్తులగువారైదింటి నుంపవలయును. లేకున్న రెండైన నుంపవలయును. ప్రతియామమునందు జాగరణయుక్తులై పూజింపవలయును. మరునాఁడు సుస్నాతులై స్వశాఖోక్త విధానమున బెల్లము, జీలకఱ్ఱ, పరమాన్నము, నెయ్యి, రావిసమిధలు, దూర్వాంకురములు వీన్నితో హోమము జేయవలయును. "సర్వమంగళమాంగల్యే" అను మంత్రము ప్రధానము. పదునాలు వెదురుపాత్రలయందు మంగళద్రవ్యములనుంచి సువాసినీలకు వాయనముల నివ్వవలయును. "ఉద్దీప్యస్వ" అనుమంత్రముతోఁ బదునాలువత్తుల దీపముల పదునాలింటిని వెలిఁగింపవలయును. సువాసినీలను దంపతులను భోజనచందనతాంబూలాదులతోఁ బూజింపవలయును.

తులసీపూజావ్రతము.

ఆచమ్య, ఆత్మనస్సర్వాభీష్టసిద్ధ్యర్థం జ్ఞానప్రాప్తిద్వారా మోక్షఫలావాప్త్యర్థం చ భర్త్రా సహ అఖండితసుఖసౌభాగ్య సంతత్యాయురారోగ్యైశ్వర్యాభివృద్ధిద్వారా తులసీదేవతా ప్రీత్యర్థం చ బృందావనే తులసీపూజాం కరిష్యే కలశం గన్ధ పుష్పాదిభిరభ్యర్చ్య దీపం ప్రజ్వాల్య ధ్యాయేత్. దీపస్త్వం బ్రహ్మరూపోఽసి జ్యోతిషాం ప్రభురవ్యయః, సౌభాగ్యం దేహి పుత్రాంశ్చ సర్వాన్కామాంశ్చ దేహిమే. ఇతి దీపదేవతాభ్యో నమః సకలపూజాపరిపూర్ణార్థే గన్ధాక్షతపుష్పాణి సమర్పయామి.

అథ తులసీధ్యానమ్.

శ్లో. ధ్యాయేచ్చ తులసీం దేవీం శ్యామాం కమలలోచనాం,
ప్రసన్నాం పద్మవదనాం వరాభయచతుర్భుజామ్.
కిరీటహారకేయూరకుండలాదివిభూషణాం,
ధవళాంకుశసంయుక్తాం పద్మాసననిషేవితామ్.
ప్రియాంచ సర్వదా విష్ణోః సర్వదేవనమస్కృతామ్.

ఇట్లు ధ్యానించిన పిదప పూజను ప్రారంభించవలెను.

దేవి త్రైలోక్యజనని సర్వలోకైకపావని,
ఆగచ్ఛ వరదే మాతః ప్రసీద తులసిప్రియే.

(ఐం ఈం సౌః శ్రీం తులస్యై నమః. ఆవాహానం సమర్పయామి.)

శ్లో. సర్వదేవమయే దేవి సర్వదా విష్ణువల్లభే,
దేవి స్వర్ణమయం దివ్యం గృహాణాసనమవ్యయే.

(ఐం ఈం సౌః శ్రీం తులస్యై నమః. నవరత్నఖచిత సింహాసనం సమర్పయామి)

సర్వే దేవే యథా స్వర్గే తథా త్వం భువి సర్వదా,
దత్తం పాద్యం గృహాణేదం తులసి త్వం ప్రసీద మే.

(ఐం ఈం సౌః శ్రీం తులస్యై నమః. పాదయోః పాద్యం సమర్పయామి.)

గన్ధపుష్పసమాయుక్తం సర్వేషాం ప్రీతిదాయకం,
అర్ఘ్యం గృహాణ త్వం దేవి దైత్యాంతకరణప్రియే.

(ఐం ఈం సౌః శ్రీం తులస్యై నమః. హస్తయోరర్ఘ్యం సమర్పయామి.)

కర్పూరవాసితం తోయం సువర్ణకలశే స్థితం,
దత్తమాచమనీయం చ గృహాణ హరివల్లభే.

(ఐం ఈం సౌః శ్రీం తులస్యై నమః శుద్ధాచమనీయం సమర్పయామి.)

స్వర్ణపాత్రే సమానీతం దధిఖండమధుప్లుతం,
మధుపర్కం గృహాణేదం మయా దత్తం సురేశ్వరి.

(ఐం ఈం సౌః శ్రీం తులస్యై నమః. మధుపర్కం సమర్పయామి.)

పంచామృతం మయానీతం పయోదధిఘృతం మధు,
సహ శర్కరయా దేవి స్నానార్థం ప్రతిగృహ్యతామ్.

(ఐం ఈం సౌః శ్రీం తులస్యై నమః. పంచామృత స్నానం సమర్పయామి.)

గంగాగోదావరీకృష్ణాపయోష్ణ్యాద్యాశ్చాపగాస్తథా,
ఆయాన్తు తా స్సదా దేవ్యా స్తులసీస్నానకర్మణి.

(ఐం ఈం సౌః శ్రీం తులస్యై నమః. మలాపకర్షణ స్నానం సమర్పయామి.)

గఙ్గా సరస్వతీ రేవా పయోష్ణీ నర్మదాజలైః,
స్నాపితాఽసి యథా దేవి తథా శాంతిం కురుష్వ మే.

(ఐం ఈం సౌః శ్రీం తులస్యై నమః శుద్ధోదకస్నానం సమర్పయామి.)

కృష్ణా సరస్వతీ కాళీ తుఙ్గభద్రా శచీ తథా,
భాగీరథీ పార్వతీ చ రమా నారాయణీ కృపీ,
సుభద్రా ద్రౌపదీ సాధ్వీ మాతా చైవాప్యరుంధతీ,
సావిత్రీ కాళికాఽహల్యా స్నాపయిష్యన్తు సర్వదా.
ఆభిః కృతాభిషేకా త్వం దదాస్యధికమంగళం,
అతస్త్వాం స్నాపయిష్యామి తులసీ విష్ణువల్లభే.
శాన్తి స్సుశాన్తి శ్శాన్తి ర్భవతు, అమృతాభిషేకోఽస్తు.

(ఐం ఈం సౌః శ్రీం తులస్యై నమః. అభిషేకం సమర్పయామి.)

అభిషేకాన్తే ఆచమనీయం సమర్పయామి.

క్షీరోదమథనోద్భూతే చంద్రలక్ష్మీసహోదరే,
గృహ్యతాం పరిధానార్థమిదం క్షౌమాంబరం శుభే.

(ఐం ఈం సౌః శ్రీం తులస్యై నమః. వస్త్రం సమర్పయామి.)

కంచుకీముపవస్త్రం చ నానారత్నైస్సమన్వితం,
గృహాణ త్వం మయా దత్తం తులసి భవహారిణి.

(ఐం ఈం సౌః శ్రీం తులస్యై నమః. కంచుకీముపవస్త్రం సమర్పయామి.)

కేసరాగరుసంయుక్తం చందనాదిసమన్వితం,
కస్తూరికాసమాయుక్తం కుంకుమం ప్రతిగృహ్యతామ్.

(ఐం ఈం సౌః శ్రీం తులస్యై నమః. కుంకుమం సమర్పయామి.)

అక్షతాంశ్చ మహాదేవి తులసి భాగ్యదాయికే,
అర్పయామి సదా భక్త్యా సుఖసంతతిలబ్ధయే.

(ఐం ఈం సౌః శ్రీం తులస్యై నమః అక్షతాన్ సమర్పయామి.)

హారిద్రాం కుంకుమం చైవ సిందూరం కజ్జలాన్వితం,
మయా నివేదితం భక్త్యా గృహాణ పరమేశ్వరి.

(ఐం ఈం సౌః శ్రీం తులస్యై నమః. సౌభాగ్యద్రవ్యం సమర్పయామి.)

మాల్యాదీని సుగన్ధీని మాలత్యాదీని సత్తమే,
మయా హృతాని పూజార్థం పుష్పాణి ప్రతిగృహ్యతామ్.

(ఐం ఈం సౌః శ్రీం తులస్యై నమః. పుష్పాణి సమర్పయామి)

తులసీ అష్టోత్తరశతనామావళిః.

ఓం శ్రీతులసీదేవ్యై నమః
శ్రీసఖ్యై
శ్రీభద్రాయై
శ్రీమనోజ్ఞానపల్లవాయై

పురందరసతీపూజ్యాయై
పుణ్యదాయై
పుణ్యరూపిణ్యై
జ్ఞానవిజ్ఞానజనన్యై
తత్వజ్ఞానస్వరూపిణ్యై
జానకీదుఃఖశమన్యై ౧౦
జనార్దనప్రియాయై
స్మరకల్మషసంహర్త్ర్యై
స్మరకోటిసమప్రభాయై
పాంచాలీపూజ్యచరణాయై
పాపారణ్యదవానలాయై
కామితార్థప్రదాయై
గౌరీశారదాసంసేవితాయై
వందారుజనమందారాయై
నిలింపాభరణాసక్తాయై
లక్ష్మీచంద్రసహోదర్యై ౨౦
సనకాదిమునిధ్యేయాయై
కృష్ణానందజనిత్ర్యై
చిదానందస్వరూపిణ్యై
నారాయణ్యై
సత్యరూపాయై
మాయాతీతాయై
మహేశ్వర్యై
శుభప్రదాయై

వదనచ్ఛవినిర్ధూతరాకా
[పూర్ణనిశాకరాయై
రోచనాపంకతిలకలసన్నిటలా
[భాసురాయై ౩౦
శుద్ధాయై
పల్లవోష్ఠ్యై
పద్మముఖ్యై
ఫుల్లపద్మదళేక్షణాయై
చాంపేయకలికాకారనాసా
[దండవిరాజితాయై
మందస్మితాయై
మంజులాంగ్యై
మాధవప్రియభామిన్యై
మాణిక్యకంకణాకారాయై
మణికుండలమండితాయై
ఇంద్రసంపత్కర్యై
శక్త్యై
ఇంద్రగోపనిభాంశుకాయై
క్షీరాబ్ధితనయాయై
క్షీరసాగరసంభవాయై
శాంతికాంతిగుణోపేతాయై
బృందానుగుణసంపత్త్యై
పూతాత్మాయై
పూతనాదిస్వరూపిణ్యై

యోగిధ్యేయాయై ౫౦
యోగానందవిదాయై
చతుర్వర్గప్రదారామాయై
చతుర్వర్ణైకపావనాయై
త్రిలోకజనన్యై
గృహమేధిసమారాధ్యాయై
సదనాంగణపావనాయై
మునీంద్రహృదయావాసాయై
మూలప్రకృతిసంజ్ఞికాయై
బ్రహ్మరూపిణ్యై
పరంజ్యోతిషే ౬౦
అవాఙ్మానసగోచరాయై
పంచభూతాత్మికాయై
పంచకోశాత్మికాయై
యోగాచ్యుతాయై
యజ్ఞరూపిణ్యై
సంసారదుఃఖశమన్యై
సృష్టిస్థిత్యంతకారిణ్యై
సర్వప్రపంచనిర్మాత్ర్యై
వైష్ణవ్యై
మధురస్వరాయై ౭౦
నిరీశ్వరాయై
నిర్గుణాయై
నిత్యాయై
నిరాటంకాయై
దీనజనపాలనతత్పరాయై
రణత్కింకిణికాజాలరత్నకాంచీలసత్కట్యై
చలన్మంజీరచరణాయై
చతురాననసేవితాయై
అహోరాత్రకారిణ్యై
ముక్తాహారభరాక్రాంతాయై
ముద్రికారత్నభాసురాయై
సిద్ధిప్రదాయై
అమలాయై
కమలాయై
లోకసుందర్యై
హేమకుంభకుచద్వయాయై
లసితకుంభద్వయాయై
చంచలాయై
లక్ష్మ్యై
శ్రీకృష్ణప్రియాయై ౮౦
శ్రీరామప్రియాయై
శ్రీవిష్ణుప్రియాయై
శంకర్యై
శివశంకర్యై
శ్రీతులస్యై
కుందకుట్మలరదనాయై

పక్వబింబోష్ఠ్యై
శరచ్చంద్రికాయై
చాంపేయనాసికాయై
కంబుసుందరగళాయై ౧౦౦
తటిల్లతాంగ్యై
మత్తభ్రమరకుంతలాయై
నక్షత్రనిభనఖాయై
రంభానిభోరుయుగ్మాయై
సైకతశ్రోణ్యై
మందకంఠీరవమధ్యాయై
కీరవాణ్యై
శ్రీమహాతులస్యై నమః

(ఐం ఈం సౌః శ్రీం తులస్యై నమః.)
అష్టోత్తరశతనామపూజాం సమర్పయామి.

వనస్పతిరసోద్భూతో గంధాఢ్యో గంధ ఉత్తమః,
ఆఘ్రేయస్సర్వదేవానాం ధూపోఽయం ప్రతిగృహ్యతామ్.
(ఐం ఈం సౌః శ్రీం తులస్యై నమః ధూపమాఘ్రాపయామి.)

వైశ్వానరప్రజ్వలితం ఘృతకార్పాసనిర్మితం,
దీపం భక్త్యా గృహాణేదం త్రైలోక్యధ్వాన్తనాశికే.
(ఐం ఈం సౌః శ్రీం తులస్యైనమః దీపం సమర్పయామి.)

అన్నం చతుర్విధం స్వాదు రసైష్షడ్భిస్సమన్వితం,
నైవేద్యం గృహ్యతాం దేవి తులసి మాధవప్రియే.

(ఐం ఈం సౌః శ్రీం తులస్యై నమః నైవేద్యం సమర్పయామి)

(అత్ర ప్రాణాయ నమః, అపానాయ నమః, వ్యానాయ నమః, ఉదానాయ నమః, సమానాయ నమః, ఏవముచ్చార్య నైవేద్యం సమర్పయేత్.)

నైవేద్యానన్తే ఆచమనీయం సమర్పయామి, మధ్యే మధ్యేపానీయం, ఉత్తరాపోశనం, హస్తప్రక్షాళనం, కరోద్వర్తనార్థే చందనం చ సమర్పయామి.

ఇదం ఫలం మయా దేవి స్థాపితం పురత స్తవ,
తేన మే సఫలావాప్తిర్భవేజ్జన్మని జన్మని.
(ఐం ఈం సౌః శ్రీం తులస్యైనమః ఫలం సమర్పయామి.)
పూగీఫలం మహద్దివ్యం నాగవల్లీదళైర్యుతం,
కర్పూరైలాసమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్
(ఐం ఈం సౌః శ్రీం తులస్యైనమః తాంబూలం సమర్ప
యామి)
హిరణ్యగర్భగర్భస్థం హేమబీజం విభావసోః,
అనంతపుణ్యఫలదమతశ్శాంతిం ప్రయచ్ఛ మే.
(ఐం ఈం సౌః శ్రీం తులస్యై నమః. దక్షిణాం సమర్ప
యామి.)
నీరాజయామి సతతం హరివల్లభేఽద్య
కర్పూరవర్తిభిరలం సుఖదాయికే త్వాం,
పాదౌ భజామ్యవిరతం తవ దేవి మాయే
వంశాయ సౌఖ్యమపి దేహి బలం చ పూర్ణమ్.
(ఐం ఈం సౌః శ్రీం తులస్యై నమః. కర్పూరార్తిక్యం
సమర్పయామి)
యాని కాని చ పాపాని జన్మాంతరకృతాని చ,
తాని సర్వాణి నశ్యన్తి ప్రదక్షిణపదేపదే.
నమస్తే గార్హ్యపత్యాయ నమస్తే దక్షిణాగ్నయే,
నమ ఆహవనీయాయ తులస్యై తే నమోనమః.
(ఐం ఈం సౌః శ్రీం తులస్యై నమః. ప్రదక్షిణనమ
స్కారాన్ సమర్పయామి)
విష్ణుప్రియకరే దేవి తులసి సుఖదాయకే,
పుష్పాంజలిం ప్రయచ్ఛామి పతేరాయుష్యవర్ధిని!

(ఐం ఈం సౌః శ్రీం తులస్యై నమః మంత్రపుష్పాంజలిం సమర్పయామి.)

గంధప్రసూనసంయుక్తం ఫలముద్రాదిశోభితం,
అర్ఘ్యం దదామి తులసి తవ ప్రీత్యై నమోనమః.

(ఐం ఈం శ్రీం తులస్యైనమః అర్ఘ్యత్రయం సమర్పయామి,)

అథ ప్రార్థనా.

సౌభాగ్యం సంతతిం దేవి ధనం ధాన్యం చ మే సదా,
ఆరోగ్యం శోకశమనం కురు మే మాధవప్రియే.
అభీష్టఫలసిద్ధిం చ సదా దేహి హరిప్రియే,
దేవైస్త్వం నిర్మితా పూర్వమర్చితాఽసి మునీశ్వరైః.
అతో మాం సర్వదా భక్త్యా కృపాదృష్ట్యా విలోకయ,
పతేరాయుశ్చ భాగ్యం చ సదా దేహి హరిప్రియే
పూతనాభయసంత్రాసాద్రక్షితశ్చ యథా హరిః,
తథా సంసారసంత్రాసాద్రక్ష మే వంశముత్తమమ్.

ఏవమనన్యమనసా తులసీం ధ్యాత్వా నమస్కారాన్ సమర్పయేత్. అనయా మయా కృతపూజయా, యథాశక్త్యా శ్రీతులసీదేవతా ప్రీయతాం న మమ.

ఇతి శ్రీతులసీ నిత్యపూజా విధిస్సమాప్తః.

తులసీ ప్రదక్షిణమంత్రము.

యాని కాని చ పాపాని జన్మాంతరకృతాని చ,
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణపదేపదే.

అని స్త్రీలు ౧౦౮ ప్రదక్షిణములను చేయవలయును.

సంతానగోపాలపూజా వ్రతము.

ఆచమ్య: మమ సత్సంతానఫలావాప్త్యర్థం శ్రీసంతాన ప్రదగోపాలకృష్ణదేవతాముద్దిశ్య గోపాలదేవతా ప్రీత్యర్థం సంతానప్రదగోపాలకృష్ణదేవతాపూజాం కరిష్యే. తదంగ కలశారాధనం కరిష్యే. కలశపూజాం కృత్వా. శ్రీసంతాన గోపాలకృష్ణం ధ్యాయేత్:—

విజయేన యుతో రథస్థితః ప్రసమానీయ సముద్రమధ్యతః,
అదదాత్తనయాన్ద్విజన్మనే స్మరణీయో వసుదేవనన్దనః.

(అని ధ్యానించి క్రమముగ పూజింపవలయును)

క్లీం దేవకీసుత గోవింద వాసుదేవ జగత్పతే,
దేహి మే తనయం కృష్ణ త్వామహం శరణం గతా.

(క్లీం శ్రీం సుతప్రద గోపాలకృష్ణాయ నమః ఆవాహనం సమర్పయామి)

క్లీం దేవకీసుత గోవింద వాసుదేవ జగత్పతే,
దేహి మే తనయం కృష్ణ త్వామహం శరణం గతా.

(క్లీం శ్రీం సుతప్రదగోపాలకృష్ణాయ నమః, ఆసనం సమర్పయామి)

క్లీం దేవకీసుత గోవింద వాసుదేవ జగత్పతే,
దేహి మే తనయం కృష్ణ త్వామహం శరణం గతా.

(క్లీం శ్రీం సుతప్రద గోపాలకృష్ణాయ నమః, పాద్యం సమర్పయామి)

క్లీం దేవకీసుత గోవిన్ద వాసుదేవ జగత్పతే,
దేహి మే తనయం కృష్ణ త్వామహాం శరణం గతా.

(క్లీం శ్రీం సుతప్రద గోపాలకృష్ణాయ నమః, అర్ఘ్యం సమర్పయామి.)

క్లీం దేవకీసుత గోవిన్ద వాసుదేవ జగత్పతే,
దేహి మే తనయం కృష్ణ త్వామహాం శరణం గతా.

(క్లీం శ్రీం సుతప్రద గోపాలకృష్ణాయ నమః, శుద్ధోదక స్నానం సమర్పయామి.)

క్లీం దేవకీసుత గోవిన్ద వాసుదేవ జగత్పతే,
దేహి మే తనయం కృష్ణ త్వామహాం శరణం గతా.

(క్లీం శ్రీం సుతప్రద గోపాలకృష్ణాయ నమః, వస్త్రయుగ్మం సమర్పయామి, తతశ్శుద్ధాచమనీయం సమర్పయామి.)

క్లీం దేవకీసుత గోవిన్ద వాసుదేవ జగత్పతే,
దేహి మే తనయం కృష త్వామహాం శరణం గతా.

(క్లీం శ్రీం సుతప్రద గోపాలకృష్ణాయ నమః, యజ్ఞోపవీతం సమర్పయామి, తతశ్శుద్ధాచమనీయం సమర్పయామి.)

క్లీం దేవకీసుత గోవిన్ద వాసుదేవ జగత్పతే,
దేహి మే తనయం కృష్ణ త్వామహాం శరణం గతా.

(క్లీం శ్రీం సుతప్రద గోపాలకృష్ణాయ నమః, గంధం సమర్పయామి.)

క్లీం దేవకీసుత గోవిన్ద వాసుదేవ జగత్పతే,
దేహి మే తనయం కృష్ణ త్వామహం శరణం గతా.

(క్లీం శ్రీం సుతప్రద గోపాలకృష్ణాయ నమః, అక్షతాన్ సమర్పయామి.)

క్లీం దేవకీసుత గోవిన్ద వాసుదేవ జగత్పతే,
దేహి మే తనయం కృష్ణ త్వామహం శరణం గతా.

(క్లీం శ్రీం సుతప్రద గోపాలకృష్ణాయ నమః, పుష్పాణి సమర్పయామి.)

శ్రీకృష్ణాష్టోత్తరశతనామావళిః.

ఓం శ్రీకృష్ణాయ నమః
కమలానాథాయ
వాసుదేవాయ
సనాతనాయ
వసుదేవాత్మజాయ
పుణ్యాయ
లీలామానుషవిగ్రహాయ
శ్రీవత్సకౌస్తుభధరాయ
యశోదావత్సలాయ
హరయే ౧౦

చతుర్భుజాత్త చక్రాసిగదా
శంఖాద్యుదాయుధాయ
దేవకీనందనాయ
శ్రీశాయ
నందగోపప్రియాత్మజాయ
యమునావేగసంహారిణే
బలభద్రప్రియానుజాయ
పూతనాజీవితహరాయ
శకటాసురభంజనాయ
నందవ్రజనానందినే

సచ్చిదానందవిగ్రహాయ
నవనీతవిలిప్తాంగాయ
నవనీతనటాయ
అనఘాయ
నవనీతనవాహారాయ
ముచికుందప్రసాదకాయ
షోడశస్త్రీసహస్రేశాయ
త్రిభంగినే
మధురాకృతయే
శుకవాగమృతాబ్ధీందవే
గోవిందాయ ౩౦
యోగినాంపతయే
వత్సవాటచరాయ
అనంతాయ
ధేనుకాసురభంజనాయ
తృణీకృతతృణావర్తాయ
యమళార్జునభంజనాయ
ఉత్తాలతాళభేత్త్రే
తమాలశ్యామలాకృతయే
గోపగోపీశ్వరాయ
యోగినే ౪౦
కోటిసూర్యసమప్రభాయ
ఇలాపతయే
పరంజ్యోతిషే
యాదవేంద్రాయ
యదూద్వహాయ
వనమాలినే
పీతవాససే
పారిజాతాపహారకాయ
గోవర్ధనాచలోద్ధర్త్రే
గోపాలాయ ౫౦
సర్వపాలకాయ
అజాయ
నిరంజనాయ
కామజనకాయ
కంజలోచనాయ
మధుఘ్నే
మధురానాథాయ
ద్వారకానాయకాయ
బలినే
బృందావనాంతసంచారిణే
తులసీదామభూషణాయ
శ్యమంతకమణేర్హర్త్రే
నరనారాయణాత్మకాయ
కుబ్జాకృష్ణాంబరధరాయ
మాయినే
పరమపూరుషాయ
ముష్టికాసురచాణూరమల్ల
యుద్ధవిశారదాయ
సంసారవైరిణే

కంసారయే
మురారయే ౭౦
నరకాంతకాయ
అనాదిబ్రహ్మచారిణే
కృష్ణావ్యసనకర్శకాయ
శిశుపాలశిరశ్ఛేత్త్రే
దుర్యోధనకులాంతకాయ
విదురాక్రూరవరదాయ
విశ్వరూపప్రదర్శకాయ
సత్యవాచే
సత్యసంకల్పాయ
సత్యభామారతాయ ౮౦
జయినే
సుభద్రాపూర్వజాయ
జిష్ణవే
భీష్మముక్తిప్రదాయకాయ
జగద్గురవే
జగన్నాథాయ
వేణునాదవిశారదాయ
వృషభాసురవిధ్వంసినే
బాణాసురకరాంతకాయ
యుధిష్ఠిరప్రతిష్ఠాత్రే ౯౦
బర్హిబర్హావతంసకాయ
పార్థసారథయే
అవ్యక్తాయ
గీతామృతమహోదధయే
కాళీయఫణిమాణిక్యరంజితశ్రీపదాంబుజాయ
దామోదరాయ
యజ్ఞభోక్త్రే
దానవేంద్రవినాశకాయ
నారాయణాయ
పరబ్రహ్మణే ౧౦౦
పన్నగాశనవాహనాయ
జలక్రీడాసమాసక్తగోపీవస్త్రాపహారకాయ
పుణ్యశ్లోకాయ
తీర్థపాదాయ
వేదవేద్యాయ
దయానిధయే
సర్వదేవాత్మకాయ
సర్వగ్రహరూపిణే
పరాత్పరాయ ౧౧౦

శ్రీకృష్ణాష్టోత్తరశతనామావళిస్సమాప్తా.

క్లీం దేవకీసుత గోవిన్ద వాసుదేవ జగత్పతే,
దేహి మే తనయం కృష్ణ త్వామహం శరణం గతా.

(క్లీం శ్రీం సుతప్రదగోపాలకృష్ణాయ నమః, ధూపమాఘ్రాపయామి.)

క్లీం దేవకీసుతగోవిన్ద వాసుదేవ జగత్పతే,
దేహి మే తనయం కృష్ణ త్వామహం శరణం గతా.

(క్లీం శ్రీం సుతప్రదగోపాలకృష్ణాయ నమః, దీపం దర్శయామి. ధూపదీపానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి.)

క్లీం దేవకీసుత గోవింద వాసుదేవ జగత్పతే,
దేహి మే తనయం కృష్ణ త్వామహం శరణం గతా.

(క్లీం శ్రీం సుతప్రదగోపాలకృష్ణాయ నమః, నైవేద్యం సమర్పయామి)

ప్రాణాయ నమః, అపానాయ నమః, వ్యానాయ నమః, ఉదానాయనమః, సమానాయనమః, మధ్యేమధ్యే పానీయం సమర్పయామి. ఉత్తరాపోశనం సమర్పయామి, హస్తౌ ప్రక్షాళయామి, పాదౌ ప్రక్షాళయామి, శుద్ధాచమనీయం సమర్పయామి.

క్లీం దేవకీసుత గోవింద వాసుదేవ జగత్పతే,
దేహి మే తనయం కృష్ణ త్వామహం శరణం గతా.

(క్లీం శ్రీం సుతప్రదగోపాలకృష్ణాయనమః, తాంబూలం సమర్పయామి)

క్లీం దేవకీసుత గోవింద వాసుదేవ జగత్పతే,
దేహి మే తనయం కృష్ణ త్వామహం శరణం గతా.

(క్లీం శ్రీం సుతప్రద గోపాలకృష్ణాయనమః, నీరాజనం సమర్పయామి.)

క్లీం దేవకీసుత గోవింద వాసుదేవ జగత్పతే,
దేహి మే తనయం కృష్ణ త్వామహం శరణం గతా.

(క్లీం శ్రీం సుతప్రదగోపాలకృష్ణాయనమః, మంత్ర పుష్పం సమర్పయామి.)

క్లీం దేవకీసుత గోవింద వాసుదేవ జగత్పతే,
దేహి మే తనయం కృష్ణ త్వామహం శరణం గతా.

(క్లీం శ్రీం కృష్ణాయ నమః, ప్రదక్షిణనమస్కారాన్ సమర్పయామి.

ఫలసమర్పణమ్.

క్లీం దామోదరాయ విద్మహే వాసుదేవాయ ధీమహి,
తం నః కృష్ణః ప్రచోదయాత్.
ఇత్యుక్త్వా పుష్పాంజలిత్రాన్ జలేన సహ విసృజేత్.
అనయా పూజయా భగవాన్ సంతానగోపాలకృష్ణః
ప్రీయతాం. ప్రసాదం శిరసా గృహ్ణామి.
పూజానంతరం మూలమంత్రం ప్రత్యహ
మష్టోత్తరశతం జపేత్.

తత్క్రమః.

అస్య శ్రీకృష్ణాష్టాదశాక్షరీమహామంత్రస్య, నారద భగవాన్ఋషిః శిరసి, గాయత్రీఛందః ముఖే, శ్రీకృష్ణో దేవతా హృదయే, క్లీం బీజం బీజే, స్వాహా శక్తిః హృదయే, ఓం కీలకం పాదయోః, శ్రీకృష్ణప్రసాదసిద్ధ్యర్థే జపే విని యోగః.

కరహృదయాదిన్యాసః.

౧. క్లీం అఙ్గుష్ఠాభ్యాం నమః.
౨. గ్లాం తర్జనీభ్యాం నమః
3. హుంఫట్ మధ్యమాభ్యాం నమః
౪. క్లాం అనామికాభ్యాం నమః
౫. ఓం కనిష్ఠికాభ్యాం నమః
౬. గ్లీం కరతలకరపృష్ఠాభ్యాం నమః
౧ క్లీం హృదయాయ నమః
౨. గ్లాం శిరసే స్వాహా
3. హుంఫట్ శిఖాయై వషట్
౪. క్లాం కవచాయ హుమ్.
౫. ఓం నేత్రత్రయాయ వౌషట్
౬. గ్లీం అస్త్రాయ ఫట్
ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః.

అథ ధ్యానశ్లోకాః.

౧. స్తనంధయ న్తం జననీముఖాబ్జం
విలోక్య మన్దస్మితముజ్జ్వలాంగం,
స్పృశంతమన్యం స్తనమంగుళీభ్యాం
వందే యశోదాంకగతం ముకుందమ్.

౨. శంఖచక్రగదాపద్మధరం శ్యామం చతుర్భుజం,
దేవకీతనయం కృష్ణం పీతవాసస మచ్యుతం.

3. సమర్పయంతం విప్రాయ నష్టానానీయ బాలకాన్,
మయూరబర్హశిరసం ధ్యాయేత్సౌదామినీనిభం.

అథ లమిత్యాదిపంచపూజాం గురుపూజాం చ కుర్యాత్

లం పృథివీతత్త్వాత్మనే శ్రీగోపాలకృష్ణాయనమః, గంధం పరికల్పయామి.

హం ఆకాశతత్త్వాత్మనే శ్రీగోపాలకృష్ణాయ నమః, పుష్పం పరికల్పయామి.

యం వాయుతత్త్వాత్మనే శ్రీగోపాలకృష్ణాయ నమః, ధూపం పరికల్పయామి.

రం తేజస్తత్త్వాత్మనే శ్రీగోపాలకృష్ణాయ నమః, దీపం పరికల్పయామి.

వం అమృతతత్త్వాత్మనే శ్రీగోపాలకృష్ణాయ నమః, అమృతనైవేద్యం పరికల్పయామి.

గురుపూజా.

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుర్గురుర్దేవో మహేశ్వరః,
గురుస్సాక్షాత్పరబ్రహ్మా తస్మై శ్రీగురవే నమః.
మంత్రోపదేష్టారం మనసా సంస్మృత్య ప్రణమేత్.

మూలమంత్రము.

ఐం క్లీం శ్రీం కృష్ణాయ గోవిందాయ గోపీజనవల్లభాయ స్వాహా (ప్రత్యహము ౧౦౮ మార్లు జపించవలయును

మంత్రగాయత్రి — క్లీం దామోదరాయ విద్మహే వాసుదేవాయ ధీమహి, తం నః కృష్ణః ప్రచోదయాత్.

చెన్నపురి : వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్‌వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.
P. I. Card Q. H. No. Ms. 22. 10—1—1946.

		ప్రతి 1-కి వెల
బృహద్యోగరత్నాకరము, తెనుగు టీకాయుతము	...	0
బృహజ్జాతకము, ఆంధ్ర టీకా [illegible]	...	[illegible]
మయవాస్తువు ,,	...	[illegible]
భృగుసూత్రములు ,,	...	0
భావార్థచంద్రిక, అం|| టీ|| తా||	...	1
మహాభారతదర్పణము, సటీక	...	1
వృద్ధపారాశర్యము, సాంధ్ర తాత్పర్యము	...	0
శకునశాస్త్రము, (శిఖినరసింహశతకము)	...	0
శ్రీపతి, సాంధ్ర తాత్పర్యము	...	1
రెట్టమతశాస్త్రము, సాంధ్ర తాత్పర్యము	...	0
లఘుజాతకము ,,	...	0
వనమాల (వర్షఫణి) ,,	...	0
వాస్తుసర్వస్వము ,,	...	0
షోడశప్రశ్నరత్నావళి, కేరళీయానుసారమైన ప్రశ్నగ్రంథమునకు తెనుగు	...	0
సనత్కుమారగృహవాస్తుశాస్త్రము, సాంధ్ర తాత్పర్యము	...	0
సనత్కుమారశిల్పశాస్త్రము ,,	...	0
స్వప్నశాస్త్రము ,,	...	0
సర్వార్థచింతామణి	...	1
సారావళి, సాంధ్ర తాత్పర్యము	...	[illegible]
సాముద్రికశాస్త్రము, సటీక	...	0
డిటో తెనుగుపద్యకావ్యము	...	0
హోరారత్నమాల, సాంధ్ర తాత్పర్యము	...	0

ఇంకయు అనేక సంస్కృతాంధ్రగ్రంథములు, నిఘంటువులు, వ్యాకరణములు, వాచకములు, శతకములు మావద్ద దొరకును.

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, మదరాసు.